


కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 29 నవంబర్ 2025 16 పేజీలు

# గల్లా పెట్టె గరం.. గరం



2లో

నిండి పోతున్న ఖజానా.. !

బ్యాంకు,విద్యుత్,ఇంటి పన్నులు భారీగా వసూళ్లు

మారిన రూల్స్.. నో డ్యూ సర్టిఫికెట్ల కోసం పరుగులు

మల్యాల, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఇంటి పన్ను చెల్లించడమే కాకుండా, ఈసారి అదనంగా చేర్చిన కొత్త నిబంధనల మేరకు, అభ్యర్థులు బ్యాంకులలో కూడా ఎటువంటి బకాయి లేనట్లు, అలాగే విద్యుత్ బిల్లులు అన్ని చెల్లింపులు జరిగినట్టుగా నో డ్యూ సర్టిఫికెట్లు కూడా జత చేయాల్సి ఉంటుందని పేర్కొనడంతో, అభ్యర్థులు ఇటు విద్యుత్ అటు బ్యాంకులు గ్రామంలో పంచాయతీ కార్యాలయం చుట్టూ పరుగులు పెడుతున్నారు,

# దోచుకున్నది నిజమేనా..!!

## అధికారుల తీరు మారేదెన్నడు..?

## వాటాలా... వ్యాపార భాగస్వామ్యాల

## దర్యాప్తు సంస్థలు రంగంలోకి

## కదులుతున్న గ్రానైట్ మాఫియా డొంక



2లో

దశాబ్ద కాలంగా ప్రకృతి సంపదను,వనరులను దోచుకుం టున్న నోరు మెదపని అధికారులు, ప్రజాప్రతినిధుల బాగోతం మెల్లమెల్లగా బయట పడుతుంది. సాధారణ బండరాయి వ్యాపారమే అనుకొని అడ్డగోలు అనుమతులు ఇచ్చి కోట్ల వ్యాపారంగా మారడంతో వ్యాపార భాగస్వామ్యాలు చేసుకొని ప్రజా ప్రతినిధులు సైతం వనరుల దోపిడీకి పరోక్షంగా సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏళ్ల తరబడిగా సాగుతున్న ఈ దోపిడీని ప్రభాతవార్త ఆధారాలతో సహా బయట పెడుతుండడంతో అక్రమాలు ఒక్కొక్క టిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇంతకాలం అడ్డగోలు గా దోచుకొని రవాణా చేసింది నిజమేనని తేలడంతో ఇకపై రవాణా చట్టబద్ధం చేయాలని నిర్ణయించిన తీరుపై ప్రత్యేక కథనం...

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త





## అగ్రహారం గుట్టల్లో మాజీ నక్సలైట్

# దారుణ హత్య

### గతంలో మాజీ నక్సలైట్ చేసిన హత్యకు ప్రతీకారంగా జరిగిన హత్యగా అనుమానం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాజీ నక్సలైట్ హత్య కలకలం సృష్టించింది. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన మాజీ నక్సలైట్ సిద్దయ్య అలియాస్ నర్సయ్య ను వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గుట్టల్లో బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు.

2లో



2లో

ఎన్నికల నిర్వహణపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

## గ్రామ పంచాయతీ ఎన్నికలు

# పారదర్శకంగా నిర్వహించాలి..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆద్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు ఫేజ్ 2 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బిసిల కళ్లల్లో

# మట్టి కొట్టింది..

### ఎంపి ఈటల రాజేందర్

### గ్రామపంచాయతి ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: కాంగ్రెస్ పార్టీ బిసిల కళ్లల్లో మట్టి కొట్టిందని, రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించిందని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయతీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో సమావేశం అయిన ఎంపి ఈటల రాజేందర్ మీడియాతో ఈ సందర్భంగా మాట్లాడుతూ...

10లో

# దోచుకున్నది నిజమేనా..!!


మొదటిపేజీ తరువాయి

## దోచుకున్నది నిజమేనా...?

గ్రానైట్ వ్యాపారం పేరిట అనుమతులకు మించి అడ్డగోలుగా తవ్వేస్తూ మైనింగ్ మాఫియాగా మారిన కరీంనగర్ గ్రానైట్ వ్యాపారులపై "వార్త" ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చింది. దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలను కూడా బయట పెట్టడంతో గ్రానైట్ వ్యాపారుల అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.అయితే అప్పటికే అందిన కాడికి దోచుకుని వ్యాపారాన్ని ఉత్తర భారతీయుల చేతుల్లో పెట్టిన మైనింగ్ మాఫియా తమకేమీ తెలియదు అన్నట్టుగా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం.. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగవేసి పరిమితికి మించి అక్రమ రవాణా చేస్తూ అధికారులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని సాగిస్తూ వచ్చిన మైనింగ్ మాఫియా వ్యవహారం బయటపడడంతో ప్రభుత్వం అక్రమ రవాణాపై దృష్టి సారించింది.ఇకపై ఖనిజ వనరులను రవాణా చేసేందుకు ముందస్తు అనుమతి తీసుకోవడంతో పాటు ఎంపిక చేసిన వాహనాల్లో మాత్రమే నిబంధనలకు లోబడి తరలించాలని నిబంధన పెట్టింది. గ్రానైట్ తరలించే వాహనాలను ముందుగా రిజిస్టర్ చేసుకొని అనుమతి తీసుకొని పరిమితి మేరకు రవాణా చేయాలని నిబంధనలో పొందుపరిచినట్లు తెలుస్తోంది.కొత్తగా అమలు చేయనున్న ఈ నిబంధన డిసెంబరు ఒకటి నుంచి అమల్లోకి రానుంది.దర్యాప్తు సంస్థల నివేదికలు మీడియా కథనాలు ఎట్టకేలకు ప్రభుత్వంలో చలనం తెప్పించి సహజ వనరుల అక్రమ రవాణాన్ని నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకుందనీ విశ్వసనీయ సమాచారం. ఇదంతా బాగానే ఉంది.కొత్తగా సహజ వనరులను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు తీసుకువచ్చిన ఈ చట్టం త్వరలో అమలు రానుండటం బాగానే ఉన్నా ఇంతకాలం దోచుకున్నది నిజమా,కాదా అన్న వివరాలను బయటపెట్టలేకపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రవాణాను చట్టబద్ధం చేసి తర్వాత అక్రమాలకు తావుండదని ప్రభుత్వ పెద్దలు ప్రకటించడం గనుక గతంలో తప్పు జరిగినట్లు పరోక్షంగా అంగీకరించినట్టేనని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి ఇంతకాలం సహజ వనరులను దోచుకుంటుంటే గ్రానైట్ వ్యాపారాన్ని అడ్డుకోవడం వెనక ఎవరి హస్తముందో తెలియాల్సి ఉంది.

### మారని అధికారుల తీరు

అవినీతి మత్తులో మునిగి వ్యాపారుల చెప్పు చేతల్లో అంట కాగిన ప్రభుత్వ అధికారుల తీరు ఇప్పటికీ మారడం లేదనే విమర్శలు లేకపోలేదు.ఏళ్ల తరబడిగా,అనుమతులు పొంది అక్రమంగా మైనింగ్ చేస్తున్న గ్రానైట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారికి వంతపాడిన అధికారులు తాజాగా ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగానే ఉందనే ఆరోపణలు ఉన్నాయి.ఇకనుంచి గ్రానైట్ రవాణా ప్రభుత్వ పరిమితికి లోబడి జరుగుతుందని, జరిగేలా చూస్తామని అధికారులు ప్రకటించడం వెనుక వాస్తవాలు బయటపడాల్సి ఉంది. తప్పుడు వే బిల్లులు,పరిమితికి మించిన రవాణా,పన్నుల ఎగవేతతో ఇంతకాలం దోచుకున్న వ్యాపారులను చూసి చూడనట్లు వ్యవహరించిన అధికారులు ఎవరు చెప్పు చేతల్లో పనిచేస్తున్నారో అర్థం కాకుండా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కార్యాలయానికి వెళితే ఉన్నతాధికారులు లేరని చెప్పడం తప్ప ఎలాంటి సమాచారం ఇవ్వని చరిత్ర కలిగిన కరీంనగర్ జిల్లా గనులు భూగర్భ శాఖ కార్యాలయం అధికారుల తీరు ఎప్పుడు మారుతుందో తెలియాల్సి ఉంది.జిల్లాలోని గ్రానైట్, మైనింగ్ ,క్రషర్,పాలిష్ యూనిట్ల సమాచారం కావాలని వార్త నెలరోజులుగా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ,ఫోన్ లు చేస్తున్న అధికారులు స్పందించకపోవడం ఆ శాఖ అధికారులకే దక్కుతుందని చెప్పుకోవచ్చు...





### వాటాలా...భాగస్వామ్యాలా...?

ప్రభుత్వాలు మారిన, ప్రజాప్రతినిధులు మారుతున్న, అధికారులు బదిలీ అవుతున్న గ్రానైట్ వ్యాపారం మైనింగ్ మాఫియాగా మారిన తీరుపై చర్యలు తీసుకోకపోవడం వెనుక వాటాలే ప్రధాన కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రానైట్,మైనింగ్ వ్యాపారంపై ఎవరు కామెంట్ చేసిన వారిని కాసులతో కొట్టడం వాటాలు పంచడంతో ఇంతకాలం నరిపెడుతూ వచ్చినట్టు సమాచారం. ఇక స్థాయికి మించిన వ్యక్తులు సమాజంలో ప్రభావితం చేయ గలిగిన వ్యక్తులు గ్రానైట్ వ్యాపారంపై మాట్లాడితే వారికి భాగస్వామ్యాలు ఇచ్చి నోరు మూయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పార్టీలకతీతంగా కొంతమంది రాజకీయ నాయకులకు సహజ వనరుల దోపిడీగా మారిన గ్రానైట్, మైనింగ్ వ్యాపారంలో భాగస్వామ్యం ఉన్నట్లు సమాచారం. లాభదాయకంగా మారిన గ్రానైట్ వ్యాపారంలో బినామీలను పెట్టి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొందరు నేతలు వ్యాపారం చేస్తున్నట్లు తేలడంతో మైనింగ్ శాఖ అధికారులు కూడా మామూళ్ల మత్తులో పడి కోట్లకు పడగలెత్తి_నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏళ్ల తరబడిగా సాగుతున్న ఈ అవినీతి,అక్రమ దందాలపై దర్యాప్తు సంస్థలు విచారించి నివేదిక అందించినా కూడా స్థానిక అధికారులతో పాటు జరిగిన అవినీతిపై ఏసీబీ అధికారులు దృష్టి సారించకపోవడం విచిత్రమే మరి. గతంలో కేంద్ర,రాష్ట్ర దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగి గ్రానైట్,మైనింగ్ మాఫియా అక్రమాలను వెలుగు లోకి తెచ్చిన విషయం విదితమే... అయినప్పటికీ ఇప్పటి వరకు వారిపై ఎటువంటి చర్యలకు ఉపక్రమించలేదు.. ఈ మధ్యకాలంలోనే అత్యున్న తప్రత్యేక దర్యాప్తు బృందం కరీంనగర్ జిల్లాలో పర్యటించి నివేదిక ప్రభుత్వానికి, అధికారులకు అందించినట్లు విశ్వసనీయ సమాచారం.. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రానైట్ అక్రమ తవ్వకాలు,రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు,చర్యలు చేపట్టనున్నట్లు జీవో జారీచేసినట్లు సమాచారం...ఇదంతా బాగానే ఉన్న మరి గతంలో జరిగిన గ్రానైట్ అవినీతి,అక్రమాలను గుర్తించిన దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలపై చర్యలు తీసుకోకుండా,సినరేజీ ఫీజు కట్టించకుండా ఇంకా ఎన్ని సంవత్సరాలు కాలం గడుపుతారనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది....





# అగ్రహారం గుట్టల్లో

# మాజీ నక్సలైట్ దారుణ హత్య

### గతంలో మాజీ నక్సలైట్ చేసిన హత్యకు ప్రతీకారంగా జరిగిన హత్యగా అనుమానం

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాజీ నక్సలైట్ హత్య కలకలం సృష్టించింది. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన మాజీ నక్సలైట్ సిద్దయ్య అలియాస్ నర్సయ్య ను వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గుట్టల్లో బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. ఈ హత్యకు గతంలో సిద్దయ్య ఇచ్చిన ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూ కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. సిద్దయ్య గతంలో అజ్ఞాతంలో ఉన్నప్పుడు తాను చేసిన హత్యల గురించి ఆ యూట్యూబ్ ఇంటర్వ్యూలో పేర్కొన్నట్లు సమాచారం. యూట్యూబ్ ఇంటర్వ్యూ ద్వారా తన తండ్రిని చంపింది సిద్దయ్య అని తెలుసుకున్న జగిత్యాల జిల్లాకు చెందిన సంతోష్ అనే యువకుడు పగతో ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అదే యూట్యూబ్ ఇంటర్వ్యూ పేరుతో సంతోష్ మాజీ నక్సలైట్ సిద్దయ్యను అగ్రహారం గుట్టల్లోకి పిలిపించి, పథకం ప్రకారం బండరాళ్లతో దాడి చేసి హతమార్చినట్లు సమాచారం. హత్య అనంతరం నిందితుడు సంతోష్ నేరుగా జగిత్యాల పోలీసులకు లొంగిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో తాము దళాలలో పని చేసినప్పుడు చేసిన పనులను ఇప్పుడు గొప్ప కోసం ఇంటర్వ్యూలలో చెబుతున్న మాజీ నక్సలైట్లు ప్రస్తుతం అప్పుడు బాధితులుగా మారిన వారి బంధువులకు టార్గెట్‌గా మారుతున్నారు.

# గల్లా పెట్టె గరం.. గరం

### నిండి పోతున్న ఖజానా.. !

### బ్యాంకు,విద్యుత్,ఇంటి పన్నులు భారీగా వసూళ్లు మారిన రూల్స్.. నో డ్యూ సర్టిఫికెట్ల కోసం పరుగులు



**మల్యాల, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఇంటి పన్ను చెల్లించడమే కాకుండా, ఈసారి అదనంగా చేర్చిన కొత్త నిబంధనల మేరకు, అభ్యర్థులు బ్యాంకులలో కూడా ఎటువంటి బకాయి లేనట్లు, అలాగే విద్యుత్ బిల్లులు అన్ని చెల్లింపులు జరిగినట్టుగా నో డ్యూ సర్టిఫికెట్లు కూడా జత చేయాల్సి ఉంటుందని పేర్కొనడంతో, అభ్యర్థులు ఇటు విద్యుత్ అటు బ్యాంకులు గ్రామంలో పంచాయతీ కార్యాలయం చుట్టూ పరుగులు పెడుతున్నారు, దీంతో ఆయా అభ్యర్థులు తమ బకాయిలన్నీ చెల్లించుకుంటున్నారు, దీంతో గ్రామపంచాయతీలలో ఎన్నో ఏళ్లుగా బకాయి పడ్డ ఇంటి పన్నులు వసూలు అవుతున్నాయి, అంతేకాకుండా బ్యాంకుల లో పెండింగ్ లో ఉన్న రుణాలు కూడా క్లియర్ అవుతున్నాయి, ఇకపోతే బకాయి పడ్డ కరెంటు బిల్లులు కూడా చెల్లించి ఆయా శాఖల నుండి నో డ్యూ సర్టిఫికెట్లు పొందుతున్నారు, దీంతో ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన బకాయిలు చెల్లింపులు జరగడంతో గల్లా పెట్టెలు గరం ,,,గరంగా మారాయి,, పంచాయతీ లలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు పోటాపోటీగా వచ్చి ఎందుకైనా మంచిదేనని పంచాయతీ ఇంటి పన్నులను వెంటనే చెల్లించడంతో గ్రామపంచాయతీ ఆదాయ వనరులు కూడా ఒకేసారి పెరిగిపోయాయి, ఈసారి ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన నిబంధనలు, షరతులు కఠినంగా మారడం వల్ల నిరుద్యోగులు ఉద్యోగాల కోసం తిరిగినట్లు, ఎన్నికల పోటీ చేసే సర్పంచ్ ,వార్డు సభ్యులు , ఇంటి పన్ను,కులం, విద్యుత్, బ్యాంక్ లలో నో డ్యూ, సర్టిఫికెట్లు పొందడానికి కార్యాలయాల చుట్టూ పరుగులు పెడుతున్నారు, ఏదేమైనా, ఎన్నికల పుణ్యమా అని బ్యాంకు లోన్లు, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు చెల్లింపులు చకచకా జరిగిపోతున్నాయి, కులం, సర్టిఫికెట్లు పొందడానికి రెవెన్యూ కార్యాలయం, మీసేవ కేంద్రాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు,

### గ్రామ పంచాయతీ ఎన్నికలు

# పారదర్శకంగా నిర్వహించాలి..

### ఎన్నికల నిర్వహణపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు ఫేజ్ 2 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల చాలా ముఖ్యమైన అంశమని, దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసీల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8, వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే తమకు తెలియజేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అట్టి నామినేషన్ ను తిరస్కరించాలని సూచించారు.



ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. జిరాక్స్ కాపీ లు వాడవద్దని, వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్ గా ఉండాలి. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవో ను సంప్రదించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్, మదన్ మోహన్, రేవంత్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 800 మెగావాట్ల ప్లాంట్‌కు గ్రీన్‌సిగ్నల్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఒకప్పుడు విద్యుత్ ఉత్పత్తికి పుట్టినిల్లుగా పేరుగాంచిన రామగుండం.. గత పదేళ్లుగా జన్కో ప్లాంట్ మూతపడటంతో నిశ్శబ్దంగా మారింది. భారీ బాయిలర్‌లు, చిమ్నీల చుట్టూ పెరిగిన నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ మరోసారి రామగుండం ప్రాంతంలో అభివృద్ధి జ్యోతి ఎగిసింది. రాష్ట్ర ప్రభుత్వం 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ ఏర్పాటుకు క్యాబినెట్‌లో మంగళవారం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం స్థానిక ప్రజల్లో పండుగ వాతావరణం సృష్టించింది.

### ప్రజల కల నెరవేర్చిన ప్రయత్నం

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దీని కోసం ఎన్నాళ్లుగానో ప్రయత్నాలు చేపట్టారు. ప్రతిసారి అసెంబ్లీ సమావేశాల్లో, ప్రభుత్వ సమావేశాల్లో ఈ ప్రాంత పరిస్థితులు, మూతపడిన ప్లాంట్ వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, ఉపాధి కోల్పోయిన కార్మికుల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తెచ్చే పనిలో ఆయన ముందున్నారు. క్యాబినెట్ ఆమోదం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే స్వయంగా హైదరాబాదులో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పలు మంత్రులను కలిసి ధన్యవాదాలు తెలిపారు.....“రామగుండం మళ్లీ వెలుగొందుతుంది“ – ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....క్యాబినెట్ నిర్ణయం తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ!!రామగుండం పరిశ్రమల శక్తి కేంద్రం. ఇక్కడి ప్రజలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు ఆమోదం రామగుండం పునర్జీవానికి నాంది. కొత్త ప్రాజెక్టు ఉపాధి అవకాశాలను విస్తరించడమే కాకుండా, పట్టణ అభివృద్ధికి కీలక మోటార్‌గా పనిచేస్తుంది. రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ, ట్రాన్స్‌పోర్ట్ సిస్టం, వైపు అడుగులు వేస్తున్నాం” అని పేర్కొన్నారు.

---

## లోకమాత చల్లని చూపు ప్రజలపై ఉండాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**.జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ముల్లోకాలను ఏలే దయగల తల్లీ చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ఆ తల్లీ దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేట లో గల లోకమాత పోచమ్మ ఆలయం లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారు శుక్రవారం ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలకగా, వేదపండితులు వేద మంత్రోచ్చరణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రివర్యులకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయం సందర్శనకు వచ్చిన మంత్రి తో పాటు, ఇతర అతిథులను ఆలయం కమిటీ పక్షాన శాలువాలతో సత్కరించారు. పూజల అనంతరం మంత్రి గారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లీ లోకమాత పోచమ్మ తల్లీ అని, ఆ తల్లిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.



ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు గాజేంగి నందయ్య పొలాస మాజీ సర్పంచ్ గాజేంగి భారతి, టిపిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాలా జ్యోతి లక్ష్మణ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్, మాజీ కౌన్సిలర్ లు గాజుల లత మునిందర్, గుగ్గిళ్ల హరీష్, ప్రముఖ సామజిక సేవకులు గోపాల చారి, ఆర్టిఏ సభ్యులు కమాటాల శ్రీనివాస్, ఆలయ కమిటీ బాధ్యులు గాజుల రాజేందర్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

---

## కాలభైరవాష్టమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్షి మ్మ సేవా సమితి అధ్వర్యంలో మార్గశిర మాసం, శుక్ల పక్షం, సందర్భంగా, శుక్రవారం కాలభైరవాష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ల స్వాతి, వనజ, శ్రీ నిజ, తార, రజిత, వాణి, ప్రసన్న, వర్ష, లావణ్య, సరోజ, ఉషారాణి, జమున, దివ్య, కృష్ణ వేణి, స్వాతి, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన జూనియర్ లెక్చరర్ రచన

### పలువురు అభినందనలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ గెజిటెడ్ సెంట్రల్ ఉమెన్ వింగ్ లో జనరల్ సెక్రటరీగా గగడం రచన జూనియర్ లెక్చరర్ ఎన్నికైనందుకు సెంట్రల్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ సార్ మరియు జగిత్యాల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అందరు కలిసి నాకు సన్మానం చేయడం జరిగింది



## ఎన్నికల ప్రక్రియలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ గాజర్ల రమేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది లాంటి ఎన్నికల ప్రక్రియలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ గాజర్ల రమేష్ అన్నారు,శుక్రవారం ఎన్నికల విధుల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసిన గాజర్ల రమేష్‌ను మర్యాదపూర్వకంగా స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ నాయకులు కలవడం జరిగింది ,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా,నిర్వర్తించడం లో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచా తప్పకుండా పాటించి జరగబోయే ఎన్నికలు నిష్పక్షపాతంగా వ్యవహరించి విజయవంతం గా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు అనారోగ్య ఇబ్బందులు, ఫీడింగ్ మదర్,రిటైర్మెంట్ కు అతి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు గురించి ఎస్టియు నాయకులు రమేష్ ని కోరగా వారు సానుకూలంగా స్పందించారు ,జిల్లా విద్యాధికారి రాము, డి ఆర్ డి ఓ , ఎఫ్ఎసి డిపిఓ రఘువరన్ తో కలిసి ఎస్ టి యు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన పుష్ప గుచ్చం అందజేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ, రాష్ట్ర నాయకులు మచ్చ శంకర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,కథలాపూర్, రాయికల్ మండలాల అధ్యక్షులు నల్ల రాజ్ కిరణ్,విద్యామని కృష్ణ ఉన్నారు.

## జీడి సారయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బ్రాహ్మణ సమాజాన్ని అవమాన పరుస్తూ కుల విరోధాలను రెచ్చగొట్టే విధంగా అసభ్యకరమైన పాట పాడిన జీడి సారయ్య పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకట కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు, మనోహర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచేలా వ్యవహరించిన సారయ్య పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో శుక్రవారం సాయంత్రం ఇల్లంతకుంట వాసి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండలములోని తెనుగువానిపల్లె కు చెందిన వంచ రవీందర్ రెడ్డి తన బైకుపై వెళ్తుండగా గంగాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన ఆరబోసిన వడ్లరాశి వల్ల ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దుబాయ్‌లో ప్రమాదం

### లక్ష్మీపూర్‌లో విషాదం

### రోడ్డు ప్రమాదంలో గల్ఫ్ కార్మికుడు దుర్మరణం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఉన్న ఊరిలో ఉపాధి లేక జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్లిన గల్ఫ్ కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఆలస్యంగా తెలిసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలంలోని లక్షిపూర్ గ్రామానికి చెందిన గడప గంగాధర్ (43) ఉపాధి నిమిత్తం 18 నెలల క్రితం దుబాయ్ వలస వెళ్లాడు అక్కడ ఉన్న ఒక కంపెనీలో కారు డ్రైవర్‌గా చేరాడు. ఈనెల 16వ తేదీన రోడ్డు దాటుతుండగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ పోషణ కోసం ఎన్నో ఆశలతో జీవనోపాధి కోసం వెళ్లిన సదరు గల్ఫ్ కార్మికుడు విగత జీవిగా మారటంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. మృతుడికి బార్య లక్ష్మి, కుమారుడు మహేందర్, కుమార్తె అదాన్య ఉన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని గ్రామస్తులు కోరారు .మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు రాష్ట మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో కృషి చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్ ఆర్ ఐ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద బీంరెడ్డి తెలిపారు.

## జూదరులను పట్టుకున్న సిసిఎస్ పోలీసులు

వెల్గటూర్ ,ప్రభాతవార్త:

ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో పక్కా సమాచారంతో సిసిఎస్ పోలీసులు శుక్రవారం కోడిపుంజులాడుతున్న వ్యక్తులను పటుకున్నారు. వారి వద్ద నుండి 4000 రూపాయలు నగదు ,రెండు పుంజులు, ఒక మొబైల్ ,వీరిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పినట్లు సమాచారం.

## తంగళ్ళపల్లిలో విషాదం

### -తల్లి,కొడుకు మృతి

తంగలపల్లి,ప్రభాతవార్త




తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. తల్లి, కొడుకు మృతి చెందడంతో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మంచికట్ల లలిత (56) గురువారం ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. శుక్రవారం మానేరు వాగులో లలిత శవమై తేలగా కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ క్రమంలో తల్లి మృతదేహాన్ని చూడకగానే తట్టుకోలేక పోయిన కొడుకు అభిలాష్ అదే మానేరు వాగులో దూకాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు, అధికారులు స్పందించి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ అభిలాష్ ను కాపాడలేకపోయారు. అభిలాష్ ప్రస్తుతం పోలీస్ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. తల్లి,కొడుకుల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలి

**ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశా...**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య...**





**కోరుట్ల, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే నియోజకవర్గానికి ముఖ్యమంత్రితో మాట్లాడి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహిస్తుందని కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ 1981 నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని స్వర్గీయ రత్నాకర్ రావు కుటుంబముతో తనకు మంచి సన్నిహిత్యం ఉందని 19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ సర్పంచిగా పనిచేశానని సుమారు 40 సంవత్సరాల తన రాజకీయ జీవితం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేశానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఇలా సహకారంతోనే తనకు ఈ డిసిసి పదవి దక్కిందాన్ని తెలిపారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ జూడో యాత్రలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారని అందులో భాగంగానే కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు ఉభయ సభల్లోనూ ఆమోదం పొంది గవర్నర్కు పంపడం జరిగిందని, ప్రతిపక్షాలన్నీ కూడా ఇది సాధ్యం కాదని తెలిసి కూడా మద్దతు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గంలో విజయవంతం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన 33 డిసిసి అధ్యక్షుల్లో 60 శాతం బీసీలకు అనగా 16 మందికి డిసిసి అధ్యక్ష పదవులు కట్టబెట్టడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మంత్రి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇస్తే అట్టి గెలిచిన గ్రామ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు అందజేస్తామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల్లో అవకాశం దక్కని వారికి నామినేటెడ్ పదవుల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఎంఏ నయీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ కరపత్ర ఆవిష్కరణ

**కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త**




సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 4 గురువారం నుండి డిసెంబర్ 10 బుధవారం వరకు నిర్వహించబోయే శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ కరపత్రాన్ని కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు. అష్టాదశ మహా పురాణ ప్రవచనాల పరంపరలో భాగంగా నాల్గవ కార్యక్రమంగా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ శ్రీ విష్ణు మహాపురాణ ప్రవచనం ఉంటుందని కావున కోరుట్ల పట్టణ మరియు పరిసర ప్రాంతాల ఆధ్యాత్మిక బంధువులు స్వయంగా కార్యక్రమానికి వచ్చి లేదా టీవీలో లైవ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, భగవద్గీత కమిటీ చైర్మన్ దొంతుల రాంకిషన్, అన్నదాన కమిటీ కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు వొటారి చిన్నరాజన్న, వొడ్నాల రామారావు, మంచాల రాజలింగం, రాచ మడుగు శ్రీనివాసరావు, తోకల రమేష్, భోగ శ్రీధర్, కట్కం రంజిత్, రుద్ర సుధాకర్, బాశెట్టి కిషన్, ఎలిమి బుచ్చన్న,ఎలగందుల రాజేంద్రప్రసాద్, మేడి లక్ష్మీకాంత్ గుప్త,గుండేటి బృగుమహర్షి, దొంతుల రమేష్, ఎలిమి శంకర్,గొడ్డుబర్ల చంద్రశేఖర్, శక్కరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపెల్లి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన మెట్ పల్లి డీఎస్పీ



**మేడిపెల్లి, ప్రభాతవార్త :** మండలంలోని సర్పంచ్ నామినేషన్ కేంద్రంగా ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మెట్ పల్లి డీఎస్పీ ఏ. రాములు సీఐ బి. సురేష్ బాబు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి ఆయన తగు సూచనలు చేయడం జరిగింది. సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా ప్రజలందరూ శాంతి భద్రతలను కాపాడుతూ, పోలీసు వారికి సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని మేడిపల్లి, భీమారం మండలాల్లోని ప్రజలని కోరారు. ఆయన వెంట మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## శ్రీ సాయిరామ ఆలయంలో కొనసాగుతున్న దత్త జయంతి ఉత్సవాలు



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ, జగదీష్ల ఆధ్వర్యం లో నిత్య మండపా రాధన, రెండవ రోజు దత్త పారాయణ హోమము, ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం, శ్రీచక్రార్చన, సామూహిక లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, కుంకుమ అర్చన, మధ్యాన్నం శ్రీ సాయినాథుని విశేష హారతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతరెడ్డి, చైర్మన్ బాలే నరసయ్య, ఆలయ డైరెక్టర్లు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహాత్మా జ్యోతిబాపులే వర్ధంతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల కోసం "అక్షరాస్యత" "సమానత్వం" "మహిళ సాధికారత" కోసం జీవితాంతం పోరాడిన మహా వీరుని పోరాటపటిమా స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం. జె. ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపల్లి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుల్లో ఒకరు "మహాత్మా జ్యోతిబాపూలే" సమాజంలో అణగారిన వర్గాల "అక్షరాస్యత", "సమానత్వం," "మహిళా సాధికారత" కోసం జీవితాంతం పోరాడిన మహావీరుని ,పోరాట పటిమ స్ఫూర్తిదాయ కమన్నారు. "పూలే" జీవిత లక్ష్యం సమాజంలో ఉన్న "అసమానతలు," "అన్యాయాలు, "కులవివక్షను" నిర్మూలించే "దిశ" గా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం, "విద్య" లేకుండా విముక్తి లేదు" అనే ఆయన సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకం అని లక్ష్మణ్ అన్నారు. "బాలికల" విద్య కోసం స్థాపించిన తొలి "మహిళా పాఠశాల" భారతీయ విద్యా చరిత్రలో విప్లవాత్మకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, వికలాంగులు, అనుబంధ సంఘ నాయకులు వొడ్నాల శ్రీనివాసరావు, చెట్టుపెల్లి ఓం ప్రకాష్, చిట్యాల లచ్చయ్య, మంగ సాయి నిఖిల్,గట్ల సాయిప్రసాద్, వంక గంగాధర్ బండారి శీను, చెట్టుపెల్లి యశ్వంత్, ప్రత మహేష్ మహేష్, చిట్యాల వర్షిత్, బెక్కం వర్షిత్, తెడ్డు సన్నీ పాల్గొన్నారు..

## వేములవాడ లో ర్యాలీ, బహిరంగ సభ ను విజయవంతం చేయండి




**కోరుట్ల, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా బీడీ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 29, 30 రెండు రోజులపాటు వేములవాడ నియోజకవర్గ స ం ( ద ం ల జరుగుతున్నందున 29 వా తేదీన రోజున వేములవాడ బస్టాండ్ నుండి బింగి మహేష్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని ఆల్ ఇండియా బీడీ సిగార్ అండ్ టొబాకో వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ నేత సుతారి రాములు తెలిపారు. ఈ ప్రదర్శనకు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు బీడీ వర్కర్ యూనియన్ జాతీయ అధ్యక్షులు కార్వేరి ఉగ్గులే, జాతీయ ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథం, ఏఐటియుసి ఆల్ ఇండియా ఇన్చార్జ వహేదానిజం, సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుతారి రాములు, భారతాలు గోవర్ధన్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. బీడీ కార్మికులకు 1000 బీడీలకు 300 కూలి ప్రభుత్వం నిర్వహించాలని 26 రోజుల పని కల్పించాలని గ్రాటివిటీ చట్టం ప్రకారం డబ్బులు చెల్లించాలని కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలని, వీడి పరిశ్రమపై అంశం తొలగించి జీఎస్టీ కి తగ్గించాలని ఈపీఎఫ్ నుండి రాజీనామా అనంతరం కనీస పెన్షన్ వెయ్యి నుండి 5000 కు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 2014 కటాఫ్ డేట్లు ఎత్తివేసి 2016 రూపాయలను నాలుగువేల 16 పెంచాలని తో పాటు బీడీ పరిశ్రమను రక్షించాలని కార్మికుల ఉపాధిని కాపాడాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ జాతీయ కౌన్సిల్లో సుదీర్ఘంగా చర్చించి ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలను చలో ఢిల్లీకి పిలుపునిస్తారని కార్మికుల ఐక్యత బలము చాటుకునేందుకు ఈ సభకు తల్లి రావాలని కోరారు.

# విడిఏ పెంచడంలో కార్మిక శాఖ వైఫల్యం

**ఆల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శనిగల శ్రీనివాస్**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

ఆల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో తిలక్ నగర్‌లోని 'సి' విభాగంలో శుక్రవారం గేటు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు శనిగల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అక్టోబర్ నెల పూర్తయినా ఇప్పటికీ జీవన వ్యయ భత్యం (విడిఏ) సూచిక గెజిట్‌ను కార్మిక శాఖ విడుదల చేయకపోవడం కార్మికులకు తీవ్ర నష్టదాయకమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడిఏ తప్పనిసరిగా పెరగాల్సి ఉందని ఆయన చెప్పారు.సంవత్సరానికి రెండుసార్లు ఏప్రిల్ ,అక్టోబర్ నెలల్లో వినిమయ ధరల సూచిక ఆధారంగా విడిఏ పాయింట్లను ప్రకటించాలి. అయితే అక్టోబర్ నెల పూర్తయినా విడిఏ గెజిట్ ప్రకటన చేయకపోవడాన్ని సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని శ్రీనివాస్ స్పష్టం చేశారు. విడిఏ ప్రకటించకపోవడం వల్ల



కార్మికులు ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, దీనివల్ల యాజమాన్యాలకే ప్రయోజనం కలుగుతోందని ఆయన ఆక్షేపించారు.వెంటనే కార్మిక శాఖ విడిఏ సూచికను విడుదల చేయాలని ఆల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, సతీష్, సురేష్, శంకర్, జగన్, శేషు, రమణ, గోవిందు, ఐలమ్మ, తిరుపతమ్మ, శారద, లక్ష్మీ ,అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

---

# ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు2025 జిల్లా స్థాయి పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్, మాజీ ఎంఈఓ డానియల్, జిల్లా చెకుముకి కన్వీనర్ లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేసుకోవాలని, మూఢనమ్మకాలు, డ్రగ్స్, బెట్టింగ్స్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. జిల్లాలోని 14 మండలాల నుండి మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా, మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మంథని జెడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం,అంతర్గాం కేజీబీవీ రెసిడెన్షియల్, ప్రయివేటు పాఠశాలల నుండి సోక్రటిక్ హార్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ మూడో వారంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్నాయని, జిల్లా విద్యార్థులు,ఉపాధ్యాయులు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. జిల్లా నలుమూలల నుండి పోటీలకు హాజరైన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన దేవేందర్ సింగ్‌కు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నం, సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి , జేవీవీ సభ్యులు షకీల్,శ్రీ విష్ణు, స్వామి, ఎండి.రహీం, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

---

# సెంట్రల్ లైటింగ్ పోల్స్‌పై 'ఫ్లెక్సీ' దందా!

**న ప్రకటనల పేరుతో ట్రాఫిక్‌కు ఆటంకం**

**ప్రభుత్వ ఆస్తులకే నష్టం**

**గోదావరి ఖని, ప్రభాత వార్త:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారుల వెంట ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్స్‌ను ప్రకటనల బోర్డుల్లా మార్చేస్తున్న ఫ్లెక్సీ ఏజెన్సీలపై కార్పొరేషన్ గట్టిగా కొరడా ఝుళిపించింది. సంబంధిత కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల మేరకు అనేక రహదారులపై ఫ్లెక్సీలు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేషన్ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.ఈ ఫ్లెక్సీల కారణంగా ప్రయాణికులకు అడ్డంకులు ఏర్పడటమే కాకుండా, రోడ్డుమధ్య నిలిచే సెంట్రల్ లైటింగ్ పోల్స్ ఆవర్తించిపోవడంతో రాత్రివేళల్లో వెలుగు తగ్గిపోతోంది. దీంతో ప్రమాదాల ముప్పు పెరగడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులకూ నష్టం జరుగుతోంది.

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

కార్పొరేషన్ ఇటీవల అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ ఏజెన్సీలకు నోటీసులు జారీచేసి.. ఇకపై ఏ పరిస్థితుల్లోనైనా సెంట్రల్ లైటింగ్ పోల్స్‌పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని స్పష్టంగా ఆదేశించింది. నోటీసులను పట్టించుకోకుండా ఎవరు ఫ్లెక్సీలు కడితే, వాటిని వెంటనే తొలగించడం పాటు, భారీ జరిమానాలు విధించనున్నట్లు అధికారులు హెచ్చరించారు.

**ప్రజా భద్రతే లక్ష్యం**

ట్రాఫిక్ సాఫీగా సాగడానికి, రాత్రివేళల్లో లైటింగ్ సమస్యలు రాకుండా ఉండడానికి, అలాగే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం తీసుకున్న చర్య ఇది అని అధికారులు వెల్లడించారు.ఆదేశాలను కఠినంగా అమలు చేస్తాం.. ఉల్లంఘిస్తే ఖచ్చితంగా శిక్ష తప్పదు" అని మున్సిపల్ వర్గాలు స్పష్టం చేశాయి.

---

# డిసెంబర్ 2 నుంచి ఇన్‌స్పైర్

## జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక జంట ప్రదర్శనలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** డిసెంబర్ 2 నుంచి ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్‌లో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (2025-26), ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్ (202425) జంట ఎగ్జిబిషన్‌లను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుండి డిఎల్‌బిపిలోని 7 ఉప అంశాలకనుగుణంగా జూనియర్(6 8తరగతుల విద్యార్థులు), సీనియర్(912తరగతుల విద్యార్థులు) విభాగాలలో సమా జహిత,వినూత్న ప్రాజెక్టులతో హాజరుకావాలని పేర్కొన్నారు. జిల్లా నుండి గత విద్యా సంవత్సరం ఎంపిక కాబడిన 106 ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రాజెక్టుల విద్యార్థులు సైతం ఇందులో పాల్గొని తమ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తారని ఆమె తెలిపారు. మండల విద్యాధికారులు, ప్రధానో పాధ్యాయులు,గైడ్ టీచర్స్ తమ పాఠశాల విద్యార్థులను ప్రోత్స హించి నాణ్యమైన ఆవిష్కరణలను రూపొందించేలా తగు రీతిలో సహాయ సహకా రాలనం దించాలన్నారు. ఇన్ స్పైర్ అవార్డులకు ఎంపికైన ప్రతి విద్యార్థి తప్పకుండా ఈ మూడు రోజుల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనేలా ప్రధానో పాధ్యాయులు తగు చర్యలు గైకొనాలని పేర్కొన్నారు.

# సత్య శోధక్‌తో ప్రజల్లో

## చైతన్యాన్ని నింపిన మహనీయుడు పూలే



**బిసి జెఏసి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సత్య శోధక సమాజంను ఏర్పాటు చేసి సమాజంలో అంటరానితనం, కుల వివక్ష, అంధ విశ్వాసాలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు అని బిసి జెఏసి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ అభివర్ణించారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, సమసమాజ స్థాపకుడు జ్యోతిబాపూలే అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బిసి జెఏసి జిల్లా కన్వీనర్లు, కో కన్వీనర్లు బొల్లం భూమేష్, అబ్దుల్ మాలిక్, సత్యేంద్ర కొమురయ్య, అంజయ్య, భూమయ్య, కోమిటిపల్లి సధానందం, కోమిటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, రవీందర్, శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, బొడ్డుపల్లి రాముర్తి తదితరులు ఉన్నారు.

---

# మండలంలో సర్పంచ్ కోసం 17 నామినేషన్లు



**చందుర్తి,నవంబర్ 28 ప్రభాతవార్త:** మండల వ్యా ప్తంగా సర్పంచ్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైన రెండవ రోజు వివిధ గ్రా మాల నుంచి సర్పంచ్ అభ్య ర్థులు 17 మంది శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే 37 మంది వార్డు సభ్యులుగా నామినేషన్లు వేశారు. సర్పంచ్ ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. మర్రిగడ్డ సర్పంచ్ స్థానానికి దూది మనిషా నామినేషన్ వేశారు,మూడపల్లి లో 1,నర్సింగాపూర్ లో 3, కట్ట లింగంపేట 2 నామినేషన్ లు, ఆసిరెడ్డి పల్లెలో 2, బండపల్లిలో 2, జోగాపూర్ లో 1,కిష్టంపేటలో 2, కొత్తపేటలో 1,లింగంపేటలో 1ఎన్గల్ లో ఒక నామినేషన్ వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం మండలంలో 17 నామినేషన్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. చివరి రోజు శనివారం సర్పంచ్,వార్డ్ మెంబర్లకు భారీగా నామినేషన్లు వచ్చే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌లో చేరిన యూత్ నాయకులు

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో ని ఉమ్మడి మానాల కు చెందిన హనుమాన్ తండా యూత్ ప్రెసిడెంట్ తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ వినోద్,కార్యదర్శి రవి,దేగవత్ కళ్యాణ్ తోపాటు నాయకులు దాదాపు 30 మంది శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యూత్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి కాబట్టే ఇతర పార్టీల నుండి యువత నాయకులు కార్యకర్తలు ఇటీవల కాలంలో కాంగ్రెస్ లో చేరుతున్నారని మొన్నటికి మొన్న ఉమ్మడి మానాలకు చెందిన దాదాపు 200 మంది కి పైగా బిఆర్ఎస్, బిజెపిల నుండి చేరారని, అందులో భాగంగా నేడు ఉమ్మడి మానాల కు చెందిన హనుమాన్ తండా బిఆర్ఎస్ యూత్ సభ్యులు 30 మంది పార్టీలో చేరారని వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించానని తెలిపారు. రానున్న రోజులలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల సహకారంతో ఉమ్మడి మానాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమ్ జలపతి తో పాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలంపై అడవిపందుల దాడి

**రుద్రంగి ప్రభాత వార్త:**

రుద్రంగి మండల కేంద్రంలో వరి పంట పొలాలపై అడవిపందులు దాడి చేశాయి. అడవిపందుల దాడిలో కంటె రెడ్డి అనే రైతుకు చెంది40 గుంటల్లో వరి పంట నష్టం చేయడంతో సుమారు 50వేల ఆస్తి నష్టం జరిగిందని రైతు తెలిపారు. అడవిపందులు, జంతువులు తరుచుగా పంట పొలాలపైదాడి చేయడం జరుగుతుందని, వాటి వల్ల చాలా పంట నష్టం అవుతుందని అన్నారు. గతంలో అడవిపందుల దాడిలో చాలా మంది రైతులకు గాయాలుఅయ్యాయని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. అడవిపందుల దాడిలోనష్టపోయిన పంటను వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి పరిశీలించి నష్టపరిహారం కోసం సంబంధిత అధికారులకు నివేదిస్తామన్నారు.



## గ్రామ పాలన అధికారుల నూతన కార్యవర్గ కమిటి ఎన్నిక

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

మండలంలోని గ్రామ పాలన అధికారుల నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక శుక్రవారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బోళ్ల రాజు (చెల్పూర్), ప్రధాన



కార్యదర్శిగా పుట్ట విజయ లక్ష్మి (రాంపూర్), ఉపాధ్యక్షులుగా నారాయణపురం రాజు( జిపిఓ), కోశాధికారిగా కొలకాని రాజు (సిర్సపల్లి ), ఆర్గనైజర్ వేముల సరిత (హుజురాబాద్), సభ్యులుగా మేకల సునీత (కాట్రపల్లి), దొనికేనా సుమలత (హుజురాబాద్), ఉడుత అనూష (ధర్మరాజు పల్లి), గడ్డం ప్రశాంత్ కుమార్ (కనుకుల గిద్ద), అంతడుపుల రాజు (పోతిరెడ్డి పేట), గోపి భాస్కర్ (సింగాపూర్), బైరి గణేష్ (జూపాక) లు ఎన్నుకోబడ్డారు. ఈ నియామక పత్రాన్ని తహశీల్దార్ జె. నరేందర్ అందజేశారు.

## సమతుల ఆహారంతో పిల్లలకు ఆరోగ్యం

**-- డాక్టర్ చందు**

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఎదుగుతున్న పిల్లలకు తల్లిదండ్రులు సమతుల ఆహారం అందించాలని, దీంతో వారు సరైన ఆరోగ్యంతో ఉంటారని హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ లోని అంగన్ వాడి కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ



ఆధ్వర్యంలో శుక్రవారం సభ, స్నేహిత - 2 కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి పౌరులైన పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని, అప్పుడు వారికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. బాల్య దశ నుండే సరైన ఆహార అలవాట్లు పిల్లలకు తల్లిదండ్రులు కల్పించాలని, తద్వారా ఆరోగ్యవంతులైన పౌరులు తయారవుతారని అన్నారు. గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవం అయ్యే విధంగా చూసుకోవాలని, తొందరపడి సిజేరియన్లకు సిద్ధపడరాదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళలు ఆరోగ్యవంతులైతే ఆ కుటుంబం బాగు పడుతుందన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ జరీనా, డాక్టర్ మధుకర్, అంగన్ వాడి సూపర్ వైజర్ రమ్య రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి...

**-- రౌడీ షీటర్ లు, బెల్ట్ షాప్ యజమానులు బైండోవర్**

**వీణవంక, ప్రభాత వార్త:**

సర్పంచుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మండలంలోని సుమారు 30 మంది రౌడీ షీటర్ లు, బెల్ట్ షాప్ యజమానులను తహశీల్దార్ ఎదుట శుక్రవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని, పోలింగ్ రోజున నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్లను ఎవరైనా బెదిరించిన, ప్రలోభాలకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా మద్యం అమ్మిన కేసు నమోదు చేస్తామని వివరించారు.

## గ్రామాల్లో ముందస్తు ఎన్నికల అవగాహన సీఐ జీ సదన్ కుమార్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలు విజయవంతం చేయుటకై ముందస్తుగా చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి, చిన్న ముల్కనూరు గ్రామాలోని పోలింగ్ కేంద్రాలను తిమ్మాపూర్ సీఐ జీ సదన్ కుమార్ శుక్రవారం సందర్శించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా పరిస్థితులను ఆయన సమీక్షించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్) నిబంధనలను, ఎన్నికల విజయవంతం లో పాత్ర గురించి వివరించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలు, ప్రలోభాలు, బెదిరింపులు జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని సీఐ స్పష్టం చేశారు. ఓటర్లు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని భద్రతా చర్యలను పోలీసులు చేపట్టినట్టు సిఐ తెలిపారు.స్వచ్ఛమైన, శాంతియుత ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను సీఐ కోరారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు ఎవ్వరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి సబ్ ఇన్ స్పెక్టర్ ఆర్ సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది ఇరు గ్రామాల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలని జువ్వాడి వినతి



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కలిసి వినతి చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రిగా దివంగత జువ్వాడి రత్నాకర్ రావు కొనసాగిన కాలంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కళ్యాణ మండప నిర్మాణం చేపట్టారన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సిఫారసు చేసిన పత్రాలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసి అందజేసినట్లు తెలిపారు. దీంతో టీటీడీ ఈవో నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేయగానే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**రికార్డుల స్వాధీనం**

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా మున్సిపల్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. రిజిస్టర్ బుక్, వాహనాల మరమ్మత్తులు, డీజిల్ కొనుగోలు బిల్లులు, నిధుల ఖర్చులకు సంబంధించిన రికార్డులు, కులాయి పన్నుల బిల్లులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, సిబ్బందిని విచారించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మున్సిపల్ లో తనిఖీలు నిర్వహించినట్లు, నిధుల వినియోగానికి సంబంధించి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ తహసిల్దార్ దినేష్, ఇంజనీర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.






## నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మెటుపల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ రమేష్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా నామినేషన్ ల వివరాలు, నామినేషన్ సరళి, హెల్ప్ డెస్క్,తదితర వివరాల సిబ్బందిని గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు.ఆయన వెంట స్థానిక ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత డయాబెటిక్ పరీక్షలు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఉచిత డయాబెటిక్ టెస్ట్ క్యాంప్ ను మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. క్లబ్ నిర్వాహకులు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందికి, కార్మికులకు సుమారు 124 మందికి ఉచితంగా డయాబెటిక్ టెస్టులను చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు ఉచిత డయాబెటిక్ టెస్టులు జరుగుతాయని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3000 మందికి ఉచిత డయాబెటిక్ టెస్టులు చేశామన్నారు పట్టణ ప్రజలు ఇట్టి డయాబెటిక్ టెస్ట్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేములవాడ రాజశేఖర్, మర్రి భాస్కర్ మున్సిపల్ సిబ్బంది ముజీబ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలం కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పసుల చిన్న నరసయ్య అతని భార్య పసుల వనిత, అతని కొడుకు పసుల నాగరాజు, మాగోని మహేందర్, ఆకుల ఆనంద్, పాముల వెంకటరమణ అను వారందరూ కలిసి టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపోలోకి అక్రమంగా ప్రవేశించి అట్టి ప్రభుత్వ స్థలంలో గుంత తవ్వి ఫ్రీ కాస్ట్ నిర్మిస్తుండగా డిపో మేనేజర్ నల్లగొండ మనోహర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. డిపో మేనేజర్ వివరాల ప్రకారం టీజీ ఆర్టీసీ స్థలంలో ఆరుగురు వ్యక్తులు స్థలంలో గుంత ఎందుకు తవ్వి ఫ్రీ కాస్ట్ నిర్మిస్తున్నారని, ఈ స్థలం మాది మేము ఇక్కడ ఫ్రీ క్యాష్ నిర్మిస్తున్నాము మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని బెదిరించినారన్నారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. డిపో మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

# ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు పై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ వ్యయ పరిశీలకులకు (ఏ. ఈ. ఓ)లకు శిక్షణ , ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు ఈ ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 2,50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ.1,50,000 అని



వెల్లడించారు. అలాగే 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ.30,000 అని తెలిపారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దని వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ శిక్షణలో వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్, నోడల్ అధికారి శేషాద్రి , డీపీఓ షరీఫుద్దీన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## రైతులు అధునాతన పద్ధతులు పాటించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రైతులు అధునాతన సాంకేతిక పద్ధతులు పాటించి వ్యవసాయం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తెలిపారు. మండలములోని వంతడుపుల గ్రామములోశుక్రవారం రైతులకు ఏర్పాటు చేసిన భూసార పరీక్ష అవగాహన కార్యక్రమంలోఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలోరైతులకు మట్టి నమూనాలను సేకరణ గూర్చి వివరించారు. అనంతరం ఫలితాలు అనుసరించి ఎరువుల వాడకం చేయాలన్నారు.నేల యొక్క భూసారాన్ని పరిరక్షించుకునే విషయముపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి గంగ,రైతులు భూపతిరెడ్డి,రవీందర్ రెడ్డి,మల్లారెడ్డి,వామన్ రెడ్డి,శ్రావణ్,పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలేకు ఘన నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జ్యోతిబాపూలే 132వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం ఘన నివాళులర్పించారు. గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంఘ భవనంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాత్ర బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంటరానితనం, అక్షరాస్యత, సమానత్వం కల్పించేందుకు చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచన విధంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ ఉపాధ్యక్షులు శివంది దేవేందర్, సంఘ నాయకులు వీరబోయిన రమేష్, పిట్ల బాబు, బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, తోక దేవదాస్, నాగారం దేవేందర్, చాత్ర బోయిన బాలయ్య, లచ్చయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ప్రతిరోజు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని నీటి సౌకర్యాలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పెద్దూరులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి సౌకర్యాన్ని తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంపీ నిధులతో రెండు పవర్ బోర్లను వేయడం జరిగిందన్నారు. పవర్ బోర్ వల్ల కేవలం మొదటి అంతస్తు వరకు నీటిని అందించగలడం జరుగుతుందని, మున్సిపల్ వెంటనే స్పందించి నీటి సమస్య లేకుండా, ఇతర మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ , సూరం వినయ్, రచ్చ రాహుల్, దేవరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**


సిరిసిల్ల టౌన్ - ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దీన్, ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే135వ వర్ధంతి వేడుకలు శుక్రవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోనాయకులు మల్లేశం, మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్,జిల్లా నాయకులు మామిడి హరీష్, మండల నాయకులు కాట్న పెల్లి రవీందర్ రెడ్డి,పినికాశి అనిల్,బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్,గడ్డం కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన జగిత్యాల డిసిసి అధ్యక్షులు నందయ్య

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, శాలువా తో సత్కరించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకం అయిన గాజెంగి నందయ్య .ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య కి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని గాలిపల్లి సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, ముస్కాన్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమేష్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. క్యాంపు కార్యాలయములో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇరువురికి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి,ఉపాధ్యక్షుడు రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యంలో తంగళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలి

## అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:





విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుశుక్రవారం రోజున జగిత్యాల పురాతన హైస్కూల్ లో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-2026 మరియు ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ 2024-25 కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా విద్యాధికారి కె. రాము ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం విశిష్ట అతిథిగా రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి .రమేష్ హాజరైనారు. అనంతరం విద్యార్థుల నూతన ఆవిష్కరణల తో ఉన్న తరగతి గదులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025 26 కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు మరియు 13వ ఇన్స్పైర్ మనాక్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చినట్లు తెలిపారు. బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగిందని, వికసిత భారత్ ప్రధాన అంశముగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందని తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ ఆది మానవుని కాలము నుండి నేటితరం వరకు ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు కనుగొనబడ్డాయి, వాళ్ళ ద్వారా మనం కొత్త కొత్త పరికరాలు వాడడానికి కారణం శాస్త్రవేత్తల ఆవిష్కరణలే అని అవి మానవాళికి నిరంతరం ఎంతో ఉపయోగమని పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా ప్రతి బాల శాస్త్రవేత్తలు తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని విద్యార్థులు గైడ్ టీచర్లు కొత్త ఆలోచనలకు సంబంధించిన ప్రయోగాలను తీసుకొని రావటం జరిగింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం మనదేశంలో శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేయనట్లయితే డిఫెన్స్ లో మనం ఇతర దేశం మీద ఆధారపడ వలసి వచ్చేది అని అదే స్థాయిలో మీరు ఆలోచించి వినూత్న ప్రదర్శనలకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఇప్పుడున్న టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టి ప్రమాదం బారిన పడకుండా సద్వినియోగం చేసుకోవాలని మరియు విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు టిఎన్జీఓ సంఘం అండగా ఉంటుంది

## జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఎన్జీవో మెటుపల్లి యూనిట్ శాఖ ఉద్యోగుల కార్యవర్గ సమావేశము మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం మెట్టుపల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి మరియు కార్యదర్శి హరిప్రసాద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి లు అతిథులు గా పాల్గొని ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, పెండింగ్ బిల్లులు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు టిఎన్జీఓ సంఘం అండగా ఉంటుందని అన్నారు. తదుపరి ఉద్యోగులు టిఎన్జీఓ సంఘం సభ్యత్వం స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా సహధ్యక్షులు ఎండి. మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు, సంయుక్త కార్యదర్శి రాజేశం, టీజీవో ఉపాధ్యక్షులు విజేందర్, నాయకులు మోహన్,నరసయ్య, రమేష్, గంగాధర్, అభినయ్, మని చందన, రజిత, వెంకటేష్, సత్యనారాయణ, శరత్, గంగారాం, దేవరావు, భూమేష్, నాగార్జున, నీరజ్, విష్ణు, రంజిత్, మహేష్, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాట) రియాద్ వారి ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్థివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో వారికి రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ వారికి అందించడంలో,ఇండియన్ ఎంబసీ వారితో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ వారి కృషి అభినందనీయమని అన్నారు.మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు.తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్రేషియా ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## 57 సంవత్సరాలు వసంతంలోకి అడుగుపెట్టిన ఏరిస్ ఆగ్రో లిమిటెడ్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ 56 సంవత్సరాలు పూర్తి చేసుకొని 57 సంవత్సరాలు వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా భగిని నివేదిత బాలికల ఆవాసము, జగిత్యాల నందు అన్నదాన సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమలో కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్, భరత్, రణధీర్, నరేష్ మనోహర్ తిరుపతి రాకేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడా పోటీలకి మోంట్ కార్మెల్ హైస్కూల్ విద్యార్థులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల ధరూర్ పట్టణంలోని మోంట్ కార్మెల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఈ నెల 28 నుండి 30 వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కండ్లకోయ లోని సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ యు/14 బాస్కెట్‌బాల్ పోటీలకి జగిత్యాల మోంట్ కార్మెల్ హైస్కూల్ విద్యార్థులు జి.శివాణీ, జి. అశ్విత్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు ఉపాధ్యాయులు సిస్టర్ జ్యోతిస్మరియ, సిస్టర్స్ రేజినా, లిల్లీ, రాణి. వ్యాయామ ఉపాధ్యాయులు మంగ, పులి విజ్ఞాన్ , సామంత్,హరీష్ విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్ అభినందించారు.

## సీడ్ డ్రాఫ్ట్ బిల్లు 2025పై సమీక్షా సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సీడ్ క్రాఫ్ట్ బిల్లు 2025 పై శుక్రవారం రోజున అవగాహన చర్చల కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరై, బిల్లులోని కీలక అంశాలపై విలువైన సూచనలు అందించారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారులు , ఎఫ్ పి ఓ సభ్యులు, రైతులు, సీడ్ డీలర్లు పాల్గొని సీడ్ బిల్లులో ప్రతిపాదించిన నిబంధనలపై చర్చించారు.జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సీడ్ డ్రాఫ్ట్ బిల్లు 2025 మొత్తం 10 షెడ్యూల్స్, 48 సెక్షన్లు కలిగి ఉందని, విత్తనాల విక్రయ ధర నియంత్రణ, విత్తన రకాలు, వంగడాలు / వైవిధ్యాల నమోదు, విత్తన విక్రయ నియంత్రణ, విత్తనాల రిజిస్ట్రేషన్కు సంబంధించిన నిబంధనలు, విత్తన ధృవీకరణ వ్యవస్థ, విత్తన విశ్లేషణ , పరీక్ష , నేరాలు , శిక్షల విధానం రైతులు, విత్తన తయారీదారులు, సరఫరాదారులు, డీలర్లు పాటించాల్సిన నిబంధనలు స్పష్టంగా వివరించబడినట్లు తెలిపారు.డి ఏ ఓ మాట్లాడుతూ, ఈ డ్రాఫ్ట్ బిల్లులో విత్తనాల నాణ్యత, రైతుల హక్కులు, కంపెనీల బాధ్యతలు, డీలర్ల రిజిస్ట్రేషన్ వంటి కీలక అంశాలపై అందరూ తమ విలువైన సూచనలు అందించాలని కోరారు.రైతులు, సంస్థలు, తమ సూచనలు అభిప్రాయాలనుజెఎస్ సీడ్స్ఏ జి ఆర్ ఐజిఓవి.ఇన్ కు 2025 డిసెంబర్ 11 వరకు ఈమెయిల్ ద్వారా పంపవచ్చు అన్నారు నిర్దేశించిన నమూనాలు వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి: ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

# పన్నుల వసూలుకు చర్యలు తీసుకోండి

## కమిషనర్ ప్రఫూల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, (ప్రభాతవార్త):

ఆస్తి పన్నుల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించి, వంద శాతం పన్నులు వసూళ్లు చేసేలా రెవెన్యూ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్రఫూల్ దేశాయ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం రెవెన్యూ విభాగం ఆర్వెల్, ఆర్ ఐలు, వార్డు ఆఫీసర్లు, ఇంజనీరింగ్ విభాగం డీఈలు, ఏఈలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులు పన్నులు చెల్లించేలా చర్యలు తీస్కోని... వారం రోజుల్లో చెల్లించని బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. పన్నులు చెల్లించని బకాయి దారుల నల్లా కనెక్షన్ తొలగించాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ఎలాంటి పన్నులు బకాయి లేకుండ చర్యలు తీస్కోవాలన్నారు. విలీన గ్రామాల డివిజన్లతో పాటు నగర వ్యాప్తంగా ఉన్న ఫంక్షన్ హాళ్ళు, పెంట్రోల్ బంకులకు సంబంధించిన వివరాల జాబిత ప్రకారం అండర్ అస్మెంట్ పూర్తి చేసి ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. కొత్తగా నగరపాలక సంస్థలో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల లో అండర్ అసెస్మెంట్లు, 2019లో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అండర్ అసెస్మెంట్లు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి, ఆస్తి పన్నుల ఎక్కవ తక్కువలను సవరించాలన్నారు. ప్రధానంగా కమర్షియల్ ప్రాపర్టీల పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటికి సంబంధించిన పెద్ద బాకాయి దారుల పన్నులను తప్పక వసూళ్ళు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్నులను కూడ వసూళ్ళు చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులు పన్నులు చెల్లించకుంటే నోటీసులు జారీ చేసి... పన్నులు చెల్లించ కుంటే నల్లా కనెక్షన్స్ తొలగించాలని ఆదేశించారు. ఎన్ పి డిసిఎల్ కమర్షియల్ విద్యుత్ మీటర్లు ఉన్న ప్రాపర్టీల ఆస్తి పన్నులను కమర్షియల్ టాక్స్ గా మార్చాలన్నారు. యూసేజ్ చేంజ్ ఉన్న అండర్ అసెస్మెంట్లు కూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం లబ్దిదారులకు అందించే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి త్వరగా గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి, నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర నిధులకోసమే పంచాయతీ ఎన్నికలు...!

### బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ

తిమ్మాపూర్ (ప్రభాత వార్త):

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా నగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం గమనించాలని అన్నారు.ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని, గ్రామాల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్, తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు, వీధి లైట్లు సహ ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతున్నాయని పేర్కొన్నారు.ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగిస్తున్నారనితెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్ఆర్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20 వేల బ్రాండెడ్ సైకిళ్లను అందించారని తెలిపారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు,పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోదీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరికరాలు అందించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు. ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేల కు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం లో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు మనం చూస్తున్నామని అన్నారు.అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి చాడ అనితా రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, బుర్ర శ్రీనివాస్, రామిడి మహేందర్ రెడ్డి, బండి స్వామి,ఉప్పునూటి సాగర్, జంగ సునీల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గెలుపు లక్ష్యంగా పని చేయాలి.

### పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు.పట్టింపులకు పోకుండా పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు,కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్, గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, పోలు రాము,రమేష్, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, రవీందర్ రావు, శ్రీధర్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి గౌడ్, ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు మానేరు విద్యార్థి ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్,(ప్రభాతవార్త):

మహబూబాబాద్లో నేటి నుండి డిసెంబర్ 1 వరకు జరుగనున్న 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 17 బాలబాలికల రగ్బీ చాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఇటీవల కరీంనగర్లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో రాణించిన మ్యాకల ప్రణయ్ అద్వితీయంగా రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రణయ్ ని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. రాష్ట్ర పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. క్రీడల్లో సాధించిన సర్టిఫికేట్లతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.




## మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలు..

మానకొండూర్, (ప్రభాతవార్త):

మానకొండూరు మండలంలోని పచ్చునూర్ గ్రామంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి వేడుకలను ఆరెపల్లి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దాసరి వేణు , దాసారం స్వామి, పిన్నింటి రాజిరెడ్డి, నరసింహారెడ్డి, కసిరెడ్డి జగన్ రెడ్డి, బోయిని కొమరయ్య, పిట్టల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ డివిజన్‌లో.. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మ దగ్ధం..

. జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఏ స్థాయిలో ఉన్న వ్యక్తి గురించి మాట్లాడుతున్నామో తెలుసుకుని మాట్లాడాలని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, తీరు మార్చుకోకపోతే భౌతిక దాడులకు సైతం వెనుకాడబోమని హుజురాబాద్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హెచ్చరించారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మండల కేంద్రాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధిగా ఉండి విచక్షణం కోల్పోయి మాట్లాడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు. ఎప్పుడు చూసిన ప్రోటోకాల్.. ప్రోటోకాల్ అని నీతులు పలికే కౌశిక్‌రెడ్డి ప్రోటోకాల్‌లో ఉన్న వ్యక్తి గురించి ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే కౌశిక్‌రెడ్డికి భయమని, అందుకే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీలలో ముఖ్యమంత్రి ఫోటో లేకుండా చెక్కులు పంచుతున్నాడని అది భయం కాదా..? అని వారు ప్రశ్నించారు. పైకి గంబీరపు మాటలు మాట్లాడుతూ లోలోపల భయపడే వ్యక్తి కౌశిక్‌రెడ్డి అని, ఎమ్మెల్యే అధికార నివాసాన్ని తన పార్టీ ఆఫీసుగా మార్చుకుని ప్రోటోకాల్ తప్పుతున్న కౌశిక్‌రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వారు అన్నారు. బుద్ధి మార్చుకుని హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ఓట్లు వేయకపోతే బ్లాక్ మెయిల్ చేయడం, సెంటిమెంట్ డైలగులు కొట్టి గెలిచిన తరువాత రూపాయి నిధులు తీసుకురాకపోగా, హుజురాబాద్ పరువు తీస్తున్నాడని వారు ఎద్దేవ చేసారు. ఇకపై కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చిల్లర మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సాయిని రవి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్గూరి కిరణ్, సందమల్ల నరేష్, సందమ్ల బాబు, పుల్ల రాధ, వేముల పుష్పలత, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నాయినేని రాజేశ్వర్‌రావు, దీక్షిత్, సూర్య, పూదరి రేణుక, శివకుమార్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**సిఎం రేవంత్‌పై.. ఎమ్మెల్యే కౌశిక్ అనుచిత వ్యాఖ్యలపై.. దళిత నేత దొంత రమేష్ ఆగ్రహం..**

ప్రజాస్వామ్యంలో వార్డు సభ్యుడు మొదలుకుని, భారత రాష్ట్రపతి వరకు ఒక ప్రోటోకాల్ సిస్టం ఉంటుంది. వ్యక్తిగతంగా ఎలాంటి బేధాభిప్రాయలు ఉన్న ప్రజస్వామ్యంలో భాద్యతయుతమైన పదవిలో ఉన్న ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టసభల్లో ఎమ్మెల్యేగా బాధ్యత వహిస్తున్న హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అనుచితమైన వ్యాఖ్యలు, అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేయడంపై హుజురాబాద్ దళిత సంఘాల నాయకుడు, మాజీ జిల్లా ఎస్సి సెల్ సెక్రటరీ దొంత రమేష్ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తీవ్రం ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ పాత్ర గొప్పదని, ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి మాట్లాడే తీరుతెన్నులు ఇంక ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అలవర్చుకోలేదని ఒక ముఖ్యమంత్రిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని భేషరతుగా క్షమాపణలు చెప్పాలని దళిత నేత దొంత రమేష్ డిమాండ్ చేసారు.



## కుంగి కూలిపోయిన చెక్‌డ్యాంకు..

### చెక్‌డ్యాంకు తేడా తెల్వని కబోదులు బిఆర్ఎస్ నేతలు.. దేశిని కోటి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టిన పలు చెక్‌డ్యాంలు ఒక్కొక్కటికి నాణ్యత ప్రమాణాల లోపంతోనే కూలిపోతున్నాయని, అదే మాదిరిగా తనుగుల, శంభునిపల్లి గ్రామాల మధ్యన ఉన్న చెక్‌డ్యాం కూలిపోయిందని, కుంగి కూలిపోయిన చెక్‌డ్యాంకు కూల్చి వేసిన చెక్‌డ్యాంకు తేడా తెలవకుండా బిఆర్ఎస్ నేతలు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో దేశిని కోటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, నాణ్యత లోపంతో కూడిన చెక్‌డ్యాంపై అనవసరమైన రాజకీయ దుష్ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆయన ఎద్దేవ చేసారు. మూడు రోజుల క్రితం మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు చేసిన మాటలు విని అసలు విషయం తనకు తెలిసినప్పటికి ఇసుక మాఫీయా బ్లాస్టుల వల్లనే అని మాట్లాడడం బాధకరమన్నారు. చెక్ డ్యాం కూలిన విషయంలో గత రెండు, మూడు రోజుల నుండి స్థానికంగా ఉన్న మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ నేతలు బ్లాస్టులు జరిగాయంటూ ఆధారాలు చూపిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. నిజంగా బ్లాస్టులు జరిగి ఉంటే పూర్తిగా పేలిపోయి చెల్లచెదురు అయ్యేదని, ఆ మాత్రం కూడా తెలియకుండా మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే.. తమ ఉనికి నిలబడడం కోసం బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటకైన అస్యతపు ఆరోపణలు మానుకోని ప్రజలకు ఉపయోగపడే విధంగా మాట్లాడాలని, లేనట్లయితే రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సీనియర్ నాయకులు అరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, పూదరి రేణుక, యగ్గని శ్రీనివాస్, పాతకాల అనిల్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కుటుంబ నియంత్ర శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో చందు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణ శిబిరాలను నవంబర్ 21నుండి డిసెంబర్ 4వ తేది వరకు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో చందు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ (ఎన్ఎస్‌వి) పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామని ఆపరేషన్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌పై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆపరేషన్ తర్వాత తీసుకోవల్సిని జాగ్రత్తల గురించి వారికి క్షుప్తంగా వివరించారు. శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులు పాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు. అర్హులైన పురుషులు జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ నవంబర్ 29, డిసెంబర్ 1 రోజులలో, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో డిసెంబర్ 2, డిసెంబర్ 4తేదిలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోగలరని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో చందు కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు సదానందం, హెల్త్ అసిస్టెంట్‌లు నరేందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## కాంగ్రెస్ పార్టీ బిసిల కళ్లల్లో మట్టి కొట్టింది...

### -- ఎంపి ఈటల రాజేందర్

### -- గ్రామపంచాయతి ఎన్నికల్లో బిజెపి విజయం తధ్యం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ బిసిల కళ్లల్లో మట్టి కొట్టిందని, రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించిందని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయతీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో సమావేశం అయిన ఎంపి ఈటల రాజేందర్ మీడియాతో ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బిసిలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపించారని అన్నారు. ఎన్నికలు వస్తాయని తెలిసినా సరైనా ఏర్పాట్లు లేవని, సర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. కొన్ని జిల్లాల్లో 17, మరికొన్ని జిల్లాల్లో 21 మాత్రమే బిసిలకు రిజర్వేషన్లు దక్కాయని, రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బిసిల కళ్ళల్లో మట్టికొట్టారని అన్నారు. బిసి వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారని అన్నారు.

గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటి వరకు బిల్లులు ఇవ్వలేదని, అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయకుండా చేశారని అన్నారు. మళ్ళీ పోటీ చేయాలంటే భయపడుతున్నారని అన్నారు. రేపు నామినేషన్ చివరి రోజు కానీ చాలా ఊర్లలో బ్రతిలాడి నామినేషన్ వేయించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బ్రతికించాలని అన్నారు. హుజురాబాద్ లో 107 గ్రామపంచాయతీలు ఉన్నాయని, మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయని అన్నారు. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నామని అన్నారు. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపిటిసిలు గెలవకుండా ఎమ్మెల్యే గెలవడం అంత సులభం కాదని, గ్రామాలలో నేరుగా సంబంధం వారికే ఉంటుందని అన్నారు. ఇవి అతి కీలకమైన ఎన్నికలని అన్నారు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చానని, ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నామని అన్నారు. రేపు కమలాపూర్ లో నామినేషన్లు చివరి రోజు, నామినేషన్ల విత్ డ్రా పూర్తి అయ్యాక గ్రామాలలో ప్రజలకు అప్పీలు చేసుకుని మా వారిని గెలిపించాలని కోరారు. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని గెలిపించుకోవడం నా బాధ్యతని, హుజురాబాద్ ప్రజానీకానికి నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నానని, నోట్లో నాలుకలా ఉండి... మీ మధ్యలో ఉండి... మీకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ రెండే అని, గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేవని, కేంద్రం నిధులు మాత్రమే వస్తున్నాయని అన్నారు. చౌరస్తాలో బల్బులు వెలగాలన్నా, సిమెంట్ రోడ్లు వేయాలన్నా, మోరీలు కట్టాలన్నా, అంగన్‌వాడీ బిల్డింగ్ కట్టాలన్నా, గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు అని, బిజెపికి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి విజయం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంధసిరి రవి కుమార్, బండి కళాధర్, పబ్బు సతీష్, తుమ్మ శోభన్ బాబు, మౌటం సంపత్, మార్క అశోక్, పిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**-42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్**

**-రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.కామారెడ్డి సభలో ముఖ్యమంత్రి చేసిన హామీలను అమలు చేయకుండా మాట మార్చుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ తీర్మానాలతో బీసీ రిజర్వేషన్లు సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు శాశ్వత న్యాయం సాధ్యమని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన నిజాయితీ చూపించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను మరచిపోయి ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెన్షన్ 4 వేలెక్క? కల్యాణలక్ష్మికి తులం బంగారం ఎక్క? మహిళా విద్యార్థినులకు స్కూటీలు ఎక్క? రైతు బంధు, రైతు బీమా పరిస్థితి ఏంటి?" అంటూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు.రామగుండం నియోజకవర్గంలోని 27 గ్రామపంచాయతీలకు బీఆర్ఎస్ ఇంచార్జీలు, కో-ఆర్డినేటర్లను ఇప్పటికే నియమించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యమై ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలని కోరారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్‌ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించడం ఖాయమని చందర్ పేర్కొన్నారు.ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కోరుకంటి చందర్ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుల ఆశయాలను కొత్త తరానికి చేరవేయడం సమాజ ధర్మమని అన్నారు.కార్యక్రమంలో ఆముల నారాయణ, గోపు అయిలయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, బాదె అంజలి, పర్లపల్లి రవి, నారాయణదాసు, మారుతి, మేడి సదానందం, కాల్వ శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బుర్ర శంకర్, పిల్లి రమేష్, సట్టు శ్రీనివాస్, బస్వరాజ్, గంగరాజు, తోకల రమేష్, గుర్రం పద్మ, ఇరుగురాళ్ల శ్రావణ్, కోడి రామకృష్ణ, కీరన్, చింటూ, ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోమెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**-జాబ్ మేళాలో 173 మందికి ఉద్యోగాలు**

**-యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యాదవ చారిటబుల్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్‌లో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ముందుగా శ్రీకృష్ణుడికి జ్యోతి ప్రజ్వాలన చేశారు. అనంతరం ట్రస్ట్ ప్రార్థన గీతం ఆలపించారు. తదనంతరం జాబ్ మేళాను ప్రారంభించారు. 16 కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాలో ఉద్యోగాల కోసం 893 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇందులో 173మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో 19మందికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక ఉత్తర్వులు అందజేశారని యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ట్రీనీటి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ వి.అశోక్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, ట్రస్ట్ గౌరవ అద్యక్షులు ఓదెల యాదవ్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,కో ఆర్డినేటర్స్ జైటెన్ సిల్క్స్ ఇన్స్టిట్యూట్ ఇంఛార్జ్ నరేష్, కార్తికేయ హెచ్ఆర్ సోల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తికేయ, పాల్గొన్నారు.

# శాస్త్రీనగర్ అయ్యప్ప గుడిలో నిత్యాన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ లోని నూతనంగా నిర్మాణం చేసిన అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం నిత్య అన్నదానం కార్యక్రమాన్ని దేవాలయం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గురుస్వామి సాయిరి మహేందర్ ప్రారంభించారు. స్వాములు నిత్య అన్న ప్రసాద వితరణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో 15 సంవత్సరాలుగా అన్నదాన శిబిరం విజయవంతంగా కొనసాగుతుందని, దాతల సహకారంతో 8 నెలల్లోనే అయ్యప్ప దేవాలయం నిర్మించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. నిత్య అన్నదాన శిబిరం మకర సంక్రాంతి జ్యోతి వరకు దాదాపు 50 రోజులు కొనసాగుతుందని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం మహేందర్ అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మిట్టపల్లి మురళి, పట్టణానికి చెందిన వ్యాపారులు, భక్తులు పెద్ద ఎత్తున అయ్యప్పలు పాల్గొన్నారు.



# అనుమానాలు, అపోహలు వీడి నేత్రదానం చేయండి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** అనుమానాలు, అపోహలు వీడి మరణానంతరం నేత్రదానానికి ముందుకు వచ్చి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌదవరపు లింగమూర్తి , గౌరవ సలహాదారు నూక రమేష్, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రాజమహేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంతోష్ నగర్‌లో నివసించే రామగిరి అభిలాష్ 18న మృతి చెందగా, అభిలాష్ నేత్రాలను దానం చేసి ఇద్దరి జీవితాలలో వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు.అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రమోళి, పట్టణ అధ్యక్షులు అనంత రాములు, నూతి సురేష్ అభినందించారు.



పెద్దపల్లి వార్త

# ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఆర్యవైశ్య భవన్ ఖనిలో శుక్రవారం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారు 63 మంది రోగులు హాజరయ్యారు. రేకుర్తి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ వారి సమగ్ర పరీక్షల ద్వారా 46 మందికి కంటి ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఉందని నిర్ధారణ చేశారు. ఆపరేషన్ అవసరమయ్యే 46 మందిలో 18 మందికి అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో 28 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రి కి బస్సులో తరలించారు. రోగులకు రక్తపరీక్షలు చేయించి, శనివారం ఉదయం కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనుగం కృష్ణమూర్తి, కార్యదర్శి ఆవునూరి శంకర్, ట్రెజరర్ చొక్కారపు వెంకటేశ్వర్లు, రాజేందర్, నార్ల ప్రసాద్, ఆర్యవైశ్య భవన్ అధ్యక్షులు నటరాజశేఖర్, వీరేశం, మామిడిపెల్లి శ్రీధర్, కొమురవెల్లి సుధాకర్, గోపాల్ రావు, కోదాటి ప్రవీణ్, కొలిపాక సతీష్, చిదురాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజనులకు స్ఫూర్తి ప్రదాత పూలే

గోదావరిఖని , ప్రభాతవార్త:



దళిత బహుజన అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని దళిత సంఘాల నాయకులు కొనియాడారు. ఆయన త్యాగాలను స్మరించుకొని, ఆయన ఆశయాల సాధనకు దళిత బహుజనులు కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పులిమోహన్ పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావు పూలే 137వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని రాజేష్ థియేటర్ సమీపాన గల పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షత వహించారు.చదువుతో పాటు సామాజిక మార్పు కోసం కృషిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారికి గురువుగా మహాత్మా జ్యోతిరావు పూలే దళిత, అణగారిన, బహుజన వర్గాలకు చదువుతో పాటు సామాజిక, సాంస్కృతిక మార్పు కోసం విశేష కృషి చేశారని తెలిపారు. పూలే ఆశయాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఏఐటీయూసీ నాయకులు గొర్రె నర్సింగరావు, యాసర్ల చిరంజీవి, పెరుక రవి, ఎంఏ కరీం, శనిగరం చంద్రశేఖర్, జిలకర రామస్వామి, బొంకూరి పవన్, మురళి మంతెన, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించండి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను సర్పంచ్ లు గా, వార్డు సభ్యులుగా ఎన్నుకొని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.చొప్పదండి లో బిజెపి రూరల్ అర్బన్ పార్టీ అధ్యక్షులు మొగిలి మహేష్ చిల్ల శ్రవణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు బిజెపి ముఖ్య నాయకులతో గంగడి కృష్ణారెడ్డి చొప్పదండిలో సమావేశం నిర్వహించి మాట్లాడారు గ్రామ పంచాయతీలకు కనీ విని ఎరుగని రీతిలో 2014 నుంచి మోడీ సర్కార్ ఇబ్బడి ముబ్బడిగా నిధులు ఇస్తుందని అంతేకాక ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యా లయం, స్మశాన వాటికలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూర య్యాయని, వీధిలైట్ల నుంచి సిసి రోడ్ల వరకు పశువుల టీకాలు నుంచి కోవిడ్ టీకాల వరకు మోడీ ప్రభుత్వమే ఇస్తున్నదని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతి గ్రామానికి ఉపాధి హామీ నిధులనుంచి సీసీ రోడ్లు డ్రైనేజీలను మంజూరు ఇప్పించారని, పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పరీక్ష ఫీజులు ఇప్పటికే చెల్లించారని, చొప్పదండి నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరికరాలు సి ఎస్ ఆర్ నిధులనుంచి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరీంనగర్ ఒకటో డివిజన్ కార్పొరేటర్ మండల ఇన్చార్జి కొలగాని శ్రీనివాస్ బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ చొప్పదండి మండల ఇంచార్జ్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మొగిలి సారయ్య, భూమిరెడ్డి, కిట్టు గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి,రాపెల్లి శ్రీనివాస్, మంచి కట్ల మల్లేష్, కాయిత సాయి రాజేందర్, జొంగోని తిరుపతి గౌడ్ ,జక్కుల అంజయ్య, శంకర్ , దయ్యాల శేఖర్ చీకట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో విద్యార్థికి బ్రాంజ్ మెడల్

చొప్పదండి ప్రభాతవార్త,

నల్గొండ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ తైక్వాండో పోటీలో(అండర్ 17 ఇయర్స్) 35 కేజీ విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి ఏ సౌమ్య (పదవ తరగతి) చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలలో బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ ఏ సౌమ్యకు ప్రత్యేకంగా అభినందిస్తూ బాలికలు కరాటే కు సంబంధించిన తైక్వాండో పోటీలలో ఎక్కువగా పాల్గొనాలని తమ ఆత్మ స్థైర్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థిని తైక్వాండో జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ గాధసంతోష్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు



## ఏకగ్రీవం దిశగా దేశాయిపేట గ్రామం

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని దేశాయిపేట గ్రామపంచాయతీ స్థానాన్ని ఏకగ్రీవం ఎన్నుకునే అవకాశం మెండుగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం ఈ మేరకు గ్రామంలోని అన్ని కుల సామాజిక వర్గాలు విద్యావేత్తలు పెద్దలు సమావేశమై గ్రామపంచాయతీని ఏకగ్రీవంగా సర్పంచి ఉపసర్పంచ్ లను ఎన్నుకుందామని అనుకున్నట్లు సమాచారం గడచిన రెండు రోజుల్లో నామినేషన్లు ఒకటి కూడా పడలేదు నేడు చివరి రోజు కావడంతో సర్పంచి స్థానానికి ఒకే ఒక్క నామినేషన్ పడే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి గతంలో దేశాయిపేట గ్రామము అభివృద్ధి పథంలో నడిచింది నిర్మల్ పురస్కార్ అవార్డును భారత రాష్టపతి నుంచి అందుకున్నారు అదే స్ఫూర్తితో సర్పంచు ను ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి

## సర్పంచుగా గుంట ఓం ప్రకాష్ నామినేషన్



**రామడుగు ప్రభాతవార్త,** రామడుగు మండలం వన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా గుంట ఓం ప్రకాష్ వన్నారం గ్రామ ప్రజలు,అన్ని పార్టీల కార్యకర్తలతో కలిసి కోలాహలం గా భారీ ర్యాలీ తో వెళ్లి కొక్కెరకుంట గ్రామపంచాయితీ కార్యాలయం లో వన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్,మాజీ ఎంపీపీ తౌటు మురళీ గారు గ్రామ ప్రజలు, అని అభిమానులు కుల సంఘాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల ఏర్పాటు

మల్యాల ,ప్రభాతవార్త

రెండవ విడత లో జరగనున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా మల్యాల మండలంలో సర్పంచ్, వార్డు సభ్యులు నామినేషన్లను దాఖలు చేయుటకు గాను క్లస్టర్ వారిగా కేంద్రాలను ఏర్పాటు చేశారు, మండలంలో మొత్తం ఓటర్లు.40307 మంది ఉండగా, అందులో పురుషులు 19150 మంది,మహిళలు 21155 మంది ఓటర్లు ఉన్నారు, డిసెంబర్ 14న జరిగే ఎన్నికల గాను,ఈనెల 30న అభ్యర్థుల నుండి నామినేషన్ లను స్వీకరిస్తారని ఎంపీడీవో స్వాతి తెలిపారు మండలంలో 19 గ్రామాలు ఉండగా 19 సర్పంచ్ పదవులు 186 వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామ పతాలను అందజేసేందుకుగాను ప్రత్యేకించి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు, నామినేషన్లు దాఖలు చేయుటకు మల్యాల మేజర్ పంచాయతీకి మల్యాల కార్యాలయం లోనే, ముత్యంపేట, గుడిపేటలకు ముత్యంపేట జిపి లో, తాటిపల్లి సర్వాపూర్ బలవంతపూర్ గ్రామాలకు తాటిపల్లి జిపి లో, లంబాడి పల్లి, మానాల, మేడం పల్లి గ్రామాలకు తకలపల్లి జీపీ లో, రామన్నపేట, నూక పల్లి, పోతారం, రాజారం గ్రామాలకు రామన్నపేట జీపి లో, రాంపూర్ , ఓబులాపూర్, గొర్రగుండం మద్దుట్ల, గొల్లపల్లి గ్రామాలకు రాంపూర్ ,జిపిలో, నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారని ఎంపీడీవో తెలిపారు, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు,

## నవోదయలో గ్రామసభ నిర్వహణపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో గ్రావ ంసభ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు నవోదయ విద్యాలయంలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు గ్రామసభ నిర్వహణలో పాల్గొని పలు అంశాలను లేవనెత్తి అవగాహన పరుచుకున్నారు ఎంపీడీవో వేణుగోపాలరావు ఆర్నకొండ ఇన్చార్జి కార్యదర్శి మునిగాల సాయికృష్ణ విద్యార్థులకు గ్రామసభ తీరు శాఖల పనితీరు పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు రాగంపేట విద్యార్థిని ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలం రాగంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8వ తరగతి విద్యార్థి ముత్యాల అక్షయ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లో నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు జరుగుతాయని, 17 సంవత్సరముల లోపు బాలికల విభాగములో ఈ విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అక్షయను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిదినకర్ , మండల విద్యాధికారి పిమోహన్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి.అజిత ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## రామకోటి పుస్తకావిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త,



కరీంనగర్ నగరంలోని నీలకంఠ భజన మండలి గౌరవ అధ్యక్షులు గర్రిపెల్లి ఆంజనేయులు వ్యవస్థాపక అధ్యక్షులు పంజల శ్రీధర్ గౌడ్ నర్సింగరావు గురు స్వామి ఆధ్వర్యంలో రామకోటి 10వ కోటి నమలిఖిత పుస్తకాలను తిగులగుట్టపల్లి లోని శ్రీ కోదండ రామాలయం లో ఆవిష్కరించారు ఇందులో భాగంగా చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి భక్తుడు ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ రామకోటి పుస్తకాలను చొప్పదండి పట్టణం లో 331 పుస్తకాలను భక్తులతోని రాయిస్తున్నారు ఈ కార్యక్రమం లో దేవస్థం చైర్మన్ అర్చకులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు . ఇంకా రామకోటి రాయ దలుచుకున్న వారు 9848073625 ఈ సెల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు

## రెండవ రోజు నామినేషన్ల వెల్లువ

చొప్పదండి ప్రభాతవార్త, స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ ఎన్నికలకు రెండవ రోజు అభ్యర్థుల నుండి నామినేషన్లు వెల్లువెత్తాయి ఈ మేరకు చాకుంట లో రెండు కోల్మికుంటలో ఒకటి గుమ్లాపూర్ లో మూడు కోనేరుపల్లిలో రెండు సాంబయ్య పల్లి లో ఒకటి భూపాలపట్నంలో రెండు వెదురుగట్టలో ఒకటి ఆర్నకొండ లో ఆరు చిట్యాలపల్లిలో 3 మంగళపల్లిలో ఒకటి రాగం పేటలో నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి చివరి రోజు శనివారం భారీ సంఖ్యలో నామినేషన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి



# వేములవాడలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుక

### ఘనంగా నివాళులు అర్పించిన బహుజన సేన నాయకులు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొదటి సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, స్త్రీలకు చదువును అందించడం కోసం పూలే తన భార్యనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని, సమాజంలో ఉన్న అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి శూద్ర వర్గాలకు చదువులు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వేములవాడ



పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తి అందించడం కోసం వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన వేములవాడ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్, మల్లారం హరీష్, నేదురి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ హంసిణి,ధార్మిక లిటిల్ జీనియస్‌లలో 3డి ప్లానిటేరియం షో

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:





ఇప్పటి వరకు హైదరాబాద్ కు మాత్రమే పరిమితమైన 3డి ప్లానిటేరియం షో మొదటిసారిగా వేములవాడలోని హంసిణి డిజి స్కూల్ మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లో ప్రదర్శించారు.అత్యాదునిక సాంకేతికతతో కూడిన ఈ షో డోమ్,ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. యూనివర్స్, పర్యావరణానికి సంబందించిన విషయాలను 3డి వ్యూ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన వేములవాడలో ఇలాంటి సాంకేతికతతో కూడిన షో నిర్వహించలేదని, మొదటిసారి తమ స్కూల్ లలో నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. చదువు అంటే కేవలం పుస్తకాలు, బోర్డు మాత్రమే కాకుండా ఇలాంటి అనుభవాన్ని విద్యార్థులకు కలిగించినప్పుడు వారిలోని పరిజ్ఞాన రెట్టింపవడంతో పాటు చదువుపై ఇష్టం కూడా పెరుగుతుందని అన్నారు. దాదాపు అందరు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. దీనికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు కూడా ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు

# సర్పంచ్ బరిలో మాజీ మహిళా నక్సలైట్

### నామినేషన్ వేసిన మాజీ కేంద్ర కమిటీ సభ్యురాలు

### 2005లో జనాన్ని వీడి అజ్ఞాతంలోకి

ప్రభాత వార్త కోనరావుపేట:



సర్పంచ్ ఎన్నికల బరిలో మాజీ మహిళా నక్సలైట్ ఉన్నారు. అప్పుడున్న భూస్వామ్య వ్యవస్థ, విప్లవ గేయాలకు ఆకర్షితురాలైన నేరళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క జిల్లాలోని కోనరావుపేట మండలం శివంగాలపల్లి తన స్వగ్రామాన్ని వీడి అజ్ఞాతంలోకి వెళ్ళింది. దాదాపు రెండు దశాబ్దాల కాలం పాటు ఆమె మావోయిస్టు పార్టీలో కొనసాగింది. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్ర కమిటీ సభ్యురాలుగా ఉన్న జ్యోతక్క పోలీసులకు లొంగిపోయింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీలో చేరి చురుగ్గా కొనసాగుతోంది. ఈ క్రమంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో తన స్వగ్రామం శివంగాలపెల్లి సర్పంచ్ ఎన్నికల బరిలో ఉంది. శుక్రవారం సర్పంచ్ పదవికి నామినేషన్ కూడా దాఖలు చేసింది. ప్రజాసేవ చేయడమే తన జీవిత లక్ష్యమని ఆమె పేర్కొంటోంది.

# మాజీ ఎంపీపీకి మంత్రి అడ్లూరి పరామర్శ


జ్యగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోదరుడుజగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తాటిపర్తి కరుణాకర్ రెడ్డిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు.

# నాసిరకం ఇసుకతో సైడ్ డ్రైనేజీ పనులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని 13వ వార్డులో బ్యాంకు పక్క గల్లిలో సైడ్ డ్రైనేజీ పనులకు నాసిరకం ఇసుకతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపట్టడంతో కాలనీ వాసులు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రం లోని బ్యాంకు పక్క గల్లిలో గతంలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇళ్ల నుంచి వచ్చేమురికినీరు, అలాగే వర్షం నీరు రోడ్డుపై నిలవడంతో గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని పలు మార్లు వార్తలు ప్రచురిచండంతో 4లక్షరూపాయల ఈజీఎస్ నిధులు మంజూరు అయ్యాయి. దీంతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాసిరకం ఇసుకతో పనులు చేపడితే మళ్ళీ ఇబ్బందులు అవుతాయని,డ్రైనేజీ పనులపై అధికారుల పర్యవేక్షణ కరువైందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఎఈ మనోహర్ను వివరణ కోరగా నాసిరకం ఇసుకతోచేపడుతున్న సైడ్ డ్రైనేజీ పనులను నిలిపివేయడం జరిగిందని తెలిపారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

రుద్రంగి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాలా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఫాక్స్ డైరెక్టర్ బుర్ర శంకర్ గౌడ్ శుక్రవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ కు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఎంఎల్ఏ ఆహ్వానించారు. అందరిని సమన్వయము చేసుకుంటూ మానాలా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, బాదనవేని రాజారాం, జుల భూమయ్య గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం, ఉపాధ్యక్షుడు గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

# చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి

### -ఫజుల్ నగర్ చెక్ పోస్ట్

### ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారుఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# 5లక్షల బీమా హామీపై వేములవాడలో ఆటోడ్రైవర్ల హర్షం

### కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన 5లక్షల ప్రమాద బీమా హామీపై హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున బీమా పాలసీ ప్రీమియం తానే చెల్లిస్తానని కేటీఆర్ ఇటీవల సిరిసిల్లలో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో వేములవాడ తిప్పాపూర్ బస్టాండు వద్ద కేటీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఆటోడ్రైవర్లను నమ్మించి మోసం చేశాడని, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కోల్పోయి 161 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, తెలంగాణలో ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం, చనిపోయిన కుటుంబాలకు 20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వెంటనే ఆటోడ్రైవర్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మారం కుమార్, నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి చందు, శంకర్.అంజత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బీసీ బిడ్డ పూలే చరిత్రను తెలుసు కోవాలి

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతం త్ర్యం వచ్చి ఇన్నేండ్లైనా అత్యధిక శాతం బీసీలకు పూలే అంటే తెలియక పోవడం బాధాకరమని అన్నారు.నాటి నుంచి నేటి వరకు మహనీ యులను వాడుకుని అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ పాలకులు ఆటు తర్వాత వారిని విస్మరిస్తున్నారని వివరించారు. ఇప్పటికి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి కేవలం 17శాతం మాత్రమే అమలు చేశారని, ఇదే కాంగ్రెస్ నైజం అని గమనించాలనేను తాను ఎమ్మెల్యే కాక ముందు నుంచే మహనీయుల చరిత్రను చాటి చెప్పున్నామని, 2016లో ఇక్కడ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పదేండ్లకే రిజర్వేషన్లు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిస్తే ఇరువై ఎండ్లు పెంచుకోవాలని చూస్తున్నారని అన్నారు.ఒకరు ఎదిగితే మరో పదిమందిని పైకి తీసుకురావాలని చూడాలే తప్ప, కేవలం మనమే ఎదుగాలని చూడద్దని ఆయన సూచించారు. చదువు సంస్కారం భవిష్యత్ కోసమేనని చెప్పిన మహనీయుడని వివరించారు. వర్షాధారిత



పంటలతో ప్రమాదం అని, చెరువులు, కుంటలు బావులు తవ్వడంతో పాటు గుట్టలపై చెక్‌డ్యాంలు నిర్మించుకోవాలని చెప్పాడని ఆయన గుర్తు చేశారు. మహనీయులను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని ఆయన తెలిపారు. పూలే, అంబేద్కర్‌లను అర్థం చేసుకుని రేపటి తరాలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భవిష్యత్ గురించి గొప్పగా ఆలోచన చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే, రాజ్యాంగం అందించిన అంబేద్కర్‌ల చరిత్ర తెలుసుకుని వారిని అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం జ్యోతిరావు సావిత్రీబాయి పూలే చిత్రపటాలను పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## భూమిని ఆక్రమిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో భూమిని అక్రమంగా సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు రామిడి పద్మ పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామస్తులు శనిగల శ్రీనివాస్, పాలమాకుల నర సింహారెడ్డి, బండారి సంపత్, తిరుపతిరెడ్డి లు అక్రమంగా తమ వ్యవసాయ భూమిని సాగు చేస్తూ తనపై హత్యాయత్నం చేశారని ఆమె ఆరోపించారు ఈ విషయంపై గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని మళ్లీ ఈరోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని. కోర్టులో సైతం ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. భూమిని అక్రమించుకున్న అక్రమ మార్వులకు పోలీసులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. నా పొలంలో అక్రమంగా ప్రవేశించి వరి పంటను హార్వెస్టింగ్ మిషన్ తో ధ్వంసం చేశారని సంపత్ నరసింహారెడ్డి ల సహకారంతో పండిన ధాన్యాన్ని కోయించి ఎత్తుకెళ్లారని ఆమె ఆరోపించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

## ఖమ్మంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా మంథని హరీష కుమార్ నామినేషన్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా మంథని హరీష కుమార్ శుక్రవారం నామినేషన్ వేశారు. తమ నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామ అభివృద్ధికి తమ సాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. యువతను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సారి తమను ఆశీర్వదించి, అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బిట్టుపల్లి గ్రామ సర్పంచ్‌గా పోగుల లావణ్య నామినేషన్

మంథని రూరల్ ప్రభాతవార్త :



సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం మండలంలోని బిట్టు పల్లి గ్రామ సర్పంచ్ గా పోగుల లావణ్య నామినేషన్ దాఖలు చేశారు. గద్దలపల్లి క్లస్టర్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటరింగ్ అధికారి కార్యాలయంలో ఆమె నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అదేవిధంగా ప్రజల వెన్నంటే ఉండి ఎల్లవేళలా సేవలందిస్తానని పేర్కొన్నారు. గెలుపు ధీమాతో ముందుకు సాగుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, తోట మల్లయ్య, వేల్పుల శ్రీనివాస్, చేరుకుతోట భగత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభ్యర్థుల సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలి

గోదావరిఖని ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులకు కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పైఎల్) జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ డిమాండ్ చేశారు. మూడు రోజుల్లోనే నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ప్రచారం చేసుకోవడానికి తక్కువ సమయం ఉండటంతో సర్టిఫికెట్ల కోసం తిరగడానికి అవకాశం లేదని, తాసిల్దార్లు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఒకే రోజులో జారీ చేయాలని కోరారు ..

## ముత్తారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సుదాటి రవీందర్ రావు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సుదాటి రవీందర్ రావు నామినేషన్ వేశారు. శుక్రవారం ఆయన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఎంపిటిసిగా గెలుపొందిన వైస్ ఎంపిపిగా పని చేశానని, తనకు రాజకీయంగా ఎంతో అనుభవం ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయంలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించానని తెలిపారు. తనను ఆదరించి, ఆశీర్వదిస్తే ముత్తారం గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తానని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చల్ల సమ్మయ్య, అలువోజు రవీంద్రచారి తదితరులున్నారు.

## రెండవ రోజు మండలంలో 65 నామినేషన్లు దాఖలు

మంథని ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం మండలంలోని 35 గ్రామ పంచాయతీల గాను 65 నామినేషన్లు దాఖలైనాయి. వీటిలో మండలంలోని ఆరిందా గ్రామంలో 1, అడవి సోమనపల్లి 3, నాగేపెల్లి 1, సిరిపురం 2, గుంజపడుగు 3, చిల్లా పల్లె 3, కన్నాల 4, నాగారం 2, అక్కేపల్లి 3, మల్లెపల్లి 1, పుట్టపాక 4, నగరంపల్లి1, లక్కేపూర్ 1, తోట గోపయ్య పల్లె 2, పోతారం 1, విలోచవరం 2, ఉప్పట్ల 4, గద్దలపల్లి 3, బిట్టుపల్లి 2, గోపాల్పూర్ 1, చిన్న ఓదాల1, ఎక్లాస్పూర్ 2, సూరయ్య పల్లె 6, ఖానాపూర్ 2, మైదుపల్లి 2, గాజులపల్లి 2, గుమ్మనూర్ 1, కాకర్ల పల్లె 6 దాఖలు కాగా 35 గ్రామపంచాయతీలో గాను వివిధ వార్డు సభ్యులకు 82 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి ఎంపిడిఓ శ్రీజా రెడ్డి తెలిపారు

## కేశనపల్లి సర్పంచ్ అభ్యర్థిగా తాత స్వప్న బాలు నామినేషన్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ బలపరిచిన తాత స్వప్న బాలు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం స ర్పంచ్ అభ్యర్థి తాత స్వప్న బాలు మాట్లాడుతూ కేశనపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ సాయశక్తుల కృషి చేశామని, అప్పటి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటిని గడప గడపకు చేరేలా పని చేశామని అన్నారు. భవిష్యత్‌లో కూడా గ్రామ అభివృద్ధికి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా పని చేస్తామని, సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు నూనె కుమార్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు తాత కుమార్ తదితరులున్నారు.

## రెండవ రోజు సర్పంచ్ స్థానాలకు 30 నామినేషన్లు

**వార్డు మెంబర్ స్థానాలకు 54 నామినేషన్లు దాఖలు**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారంలో 2వ రోజు సర్పంచ్ స్థానాలకు 30 నామినేషన్లు, వార్డు మెంబర్ స్థానాలకు 54 నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపిడిఓ సురేష్ తెలిపారు. ముత్తారంలో 3 నామినేషన్లు సర్పంచ్ స్థానానికి, 7 నామినేషన్లు వార్డు మెంబర్ స్థానాలకు, అదేవిధంగా ఓడేడులో 2 సర్పంచ్, 11 వార్డు మెంబర్, అడవీ శ్రీరాంపూర్‌లో 3 సర్పంచ్, 6 వార్డు మెంబర్, మైదంబండలో 2 సర్పంచ్, 4 వార్డు మెంబర్, హరిపురంలో 1 సర్పంచ్, 4 వార్డు మెంబర్ , పోతారంలో 4 సర్పంచ్, 8 వార్డు మెంబర్, కేశనపల్లిలో 2 సర్పంచ్, 8 వార్డు మెంబర్, దరియాపూర్‌లో 2 సర్పంచ్, లక్కారంలో 1 సర్పంచ్, మచ్చుపేటలో 3 సర్పంచ్, ఖమ్మంపల్లిలో 2 సర్పంచ్, 1 వార్డు మెంబర్, జిల్లలపల్లిలో 3 సర్పంచ్, సీతంపేటలో 2 సర్పంచ్, 5 వార్డు మెంబర్ నామినేషన్లు వచ్చాయని ఆయన వివరించారు.

## జల వనరుల వివరాలను సమగ్రంగా సేకరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త



జల వనరులతో పాటు ప్రతి నీటి వనరులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరించాలని సి పి ఓ సత్యం అన్నారు. స్థానిక రైతు వేదికలో శుక్రవారం చిన్న నీటి వనరుల గణనపై అన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి, బీర్పూర్ మండలాలకు చెందిన చిన్న నీటి వనరుల గణాంకాలను పక్కదింటిగా, శాస్త్రీయంగా చేపట్టాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు, లిఫ్ట్ ఇరిగేషన్, నీటి నిల్వ ప్రాంతాలు, బోర్వెల్స్ తోపాటు జల వనరులకు సంబంధించిన వాటి వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. ప్రతి నీటి వనరుల వద్దకు వెళ్లి ఫోటో తీయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, బీర్పూర్ తహశీల్దర్లు శ్రీనివాస్, సుజాత, డివైఎస్ఓ రామకృష్ణ ఎంపీ ఇయర్స్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాల మల్లన్న స్వామిని దర్శించుకున్న మంత్రి

వెల్గటూర్ - ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం లోని పర్వతాల మల్లన్న స్వామి ఆలయాన్ని ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం రోజున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాంత ప్రజల అభి వృద్ధి క్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి ఆలయా నికి కావాల్సిన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి మొహమ్మద్ అబి, పొట్లపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన నామాపూర్ పాఠశాల విద్యార్థులు

పెగడపల్లి, ప్రభాతవార్త:




చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జిల్లాస్థాయి లో నిర్వహించిన టాలెంట్ టెస్టులో పెగడపల్లి మండలం నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీ వర్ష, చైత్ర, సుస్మిత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచే జిల్లా స్థాయిలో ఎన్నికైన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి సులోచన అభినందించారు.

## రెండవ రోజు ప్రశాంతంగా దాఖలైన నామినేషన్ ప్రక్రియ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 28 వ తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 297, వార్డు మెంబర్ స్థానాలకు 456 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. సర్పంచ్ స్థానాలకు భీమారం : 45కథలాపూర్ : 52మల్లాపూర్ :55కోరుట్ల : 31మెట్ పెల్లి : 50ఇబ్రహీంపట్నం : 38మేడిపెల్లి: 26వార్డు మెంబర్ స్థానాలకుభీమారం : 61కథలాపూర్ : 112మల్లాపూర్ : 47కోరుట్ల : 58మెట్ పెల్లి : 88ఇబ్రహీంపట్నం : 74మేడిపెల్లి : 16 స్థానాలకు నామినేషన్లు వేశారు

## బాల్యవివాహాల నిరోధంపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు మహిళాభివృద్ధి ఆధ్వర్యంలో మండలంలోని రాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారులు పడాల సురేష్, జాన్సన్ బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం , పదార్థాలు మాదక ద్రవ్యాల వల్ల జరిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిరోధక చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహం జరిపితే చట్టరీత్యా నేరం అవుతుందని బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారికి జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు అత్యవసర సహాయం కోసం 1098 లేదా పోలీస్ సేవలను వినియోగించుకోవడానికి 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు ప్రణీత, వనిత, విజయ, ఉపాధ్యాయులు నీరజ, కృష్ణవేణి, ఫర్హానా, మహేష్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, ఆశాలు, ఏ ఎన్ ఎం లు, వివో స్రవంతి , భూలక్ష్మి, సి హెచ్ లక్ష్మి, సి ఏ కృప, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## విద్యార్థినిల భద్రతపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:




విద్యార్థినిల భద్రతపై శుక్రవారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని, సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని షీ టీమ్ ఏ. ఎస్.ఐ ప్రమీల, వీరయ్యలు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో షీ టీం సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల్లో నామాపూర్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల, టౌన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజున నలంద డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక సంస్థల పాఠశాలల విభాగంలో పెగడపల్లి మండలంలోని నామాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని, చెకుముకి సైన్స్ సంబరాల జిల్లా కన్వీనర్ తులసి ఆగమయ్య తెలిపారు గురుకుల పాఠశాలల విభాగంలో కేజీబీవీ మల్యాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బాసరములు, బి శ్రీనివాస్, వంశీకృష్ణ ,ఒజ్జా శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## మహాత్మ జ్యోతిబాపూలేకు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల జలంధర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జలంధర్ మాట్లాడుతూ బలహీనవర్గాల ప్రజల ఉన్నతంగా ఎదగాలన్న సంకల్పంతో సామాజిక ఆర్థిక అసమానతలు ఉండకుండా ప్రతి ఒక్కరు జ్ఞానవంతులు కావాలన్న దృక్పథంతో విద్యాలయాలు ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించిన గొప్ప సామాజిక తత్వవేత్త అన్నారు. ఈ కార్యక్రమంలో కచ్చు కొమురయ్య, తాడూరి సత్యం, బల భక్తుల కిషన్, దేవరకొండ శ్యామ్, కలకోట సత్యం, సంగేమ్ కళ్యాణ్, ఆవుల ప్రవీణ్, గంగాధర మధుసూదన్, ఐతరవేని వెంకటేష్, ఐతరవేని మధు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో గాయత్రి పరివార్ కలశ రథయాత్ర


గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం రాఘవపట్నంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కలశ రథ యాత్ర శుక్రవారం శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్ లో నవంబర్ 29, 30 తేదీలలో 108 కుండముల గాయత్రి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో సంప్రదాయ వస్త్రధారణలో యాగం లో పాల్గొనాలన్నారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు అనుమాండ్ల రాఘవ రెడ్డి, మెరుగు రవి గౌడ్, శంకరయ్య, రాజేశం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకోగా, అధ్యక్షులుగా బోరపురెడ్డి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి రాజేష్, ఉపాధ్యక్షులుగా బండి ప్రవీణ్, బక్కశెట్టి రవీందర్, కోశాధికారిగా గడిపెల్లి. కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఎన్నికల అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న ఐదు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని , ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు బండి మహేష్, కాశెట్టి రమేష్, శీలం రాజేష్, కనపర్తి సంతోష్, కాశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి రాజేశ్వర్ గుండ రమేష్ విష్ణు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలి

■ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

■ సిరిసిల్ల గీతానగర్ జడ్పీ హైస్కూల్లో

**జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వికసిత్, ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా పాఠశాలల విద్యార్థుల జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన




ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, ఎలా తయారు చేశారు,వాటి వినియోగం, వచ్చే ఫలితాలను అడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. ప్రయోగాలతోనే ఆ పాఠ్యాంశంపై మంచి అవగాహన వస్తుందని, అది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు.సౌర విద్యుత్, పవన విద్యుత్, థర్మో డైనమిక్స్, కిరణజన్య సంయోగ క్రియ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. సైన్స్ మ్యూజియం కోసం కావలసిన స్థలం కోసం ప్రతిపాదనలు పంపాలని, వివిధ సైన్స్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు,వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వట్టెముల , నుకలమర్రి గ్రామలలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను రూరల్ సి.ఐ,ఎస్.ఐ లతో కలసి పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

◉ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున

50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి

◉జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, ఆయుధాలు వంటి వాటిని తనిఖీ చేసి పట్టుకోవడానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి 3 ఎస్.ఎస్.టి, 20 ఎఫ్.ఎస్.టి టీంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, స్పెషల్ టీమ్‌ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలు నిష్పాక్షి కంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రత్యేక బృందాల్లో తప్పనిసరిగా మెజిస్ట్రేట్ స్థాయి అధికారి ఒకరు, నలుగురు పోలీసు సిబ్బంది, అవసరమైతే కెమెరామెన్/వెబ్‌క్యామ్ సామగ్రి, ప్రత్యేక వాహనం ఉంటాయి. ఎన్నికల అధికారులు, పోలీసులకు వచ్చే సమాచారం, పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉంటుంది. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు, ఇచ్చే బహుమతులు, పంచే డబ్బులు, మద్యం వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు దృష్టిసారించాలని సూచించారు. తమ గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, ఎన్నికల ఏర్పాట్లు, ప్రక్రియను వీరు పరిశీలిస్తారని, అవసరమైతే స్థానిక అధికారులకు సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు.



ఫ్లయింగ్ స్కాడ్‌ల విధి నిర్వహణ ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని ఎం.సి.సి లో ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షి స్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలి తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్ కు సమర్పించాలని తెలిపారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదు ను సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా ఇంటి లోపల నగదు ఉంది అన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఫ్లయింగ్ స్కాడ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్, జిల్లా మరియు నోడల్ అధికారులు రఘువరన్, మదన్ మోహన్, బి.నరేష్, పి. నరేష్, రేవంత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

◗దుమ్ము ధూళితో ప్రజలు అనారోగ్యం

◗ప్రజా సమస్యలను పట్టించుకుని అధికారులు

◗రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో శుక్రవారం మహిళలు,గ్రామస్తులు ఇసుక లారీలను అడ్డుకున్నారు.ఇసుక లారీలను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..గ్రామంలో నుండి నిత్యం వందల లారీల రాకపోకలతో ఇళ్లలోకి దుమ్ము,ధూళి చేరి అనారోగ్యాల పాలవుతున్నామన్నారు.లారీల రాకపోకలతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంత చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడంతో లారీలను అడ్డగించడం తప్ప పరిష్కారం కనిపించలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.శీతాకాలం కావడంతో ఉదయాన్నే దుమ్మూ,ధూళి పీల్చుకోవడం ద్వారా వృద్ధులకు,పిల్లలకు శ్వాసకోశ వ్యాధులు,చెస్ట్,లంగ్స్ సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.స్థానిక ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మానకొండూర్,జమ్మికుంట రోడ్డుపై అన్నారం గ్రామంలో మహిళలు బైఠాయించడంతో సమాచారం అందుకున్న స్థానిక మానకొండూర్ సిఐ సంజీవ్ అన్నారం గ్రామానికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. దీంతో ఇసుక లారీలు, పలు వాహనాలు అరగంట పాటు రహదారిపై నిలిచిపోయాయి.




# సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సెన్సిటివ్ మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు , పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.శుక్రవారం రోజున జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు, సెన్సిటివ్ మరియు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ఎమ్మార్వో, ఎంపిడిఓలకు మరియు ఎస్ హెచ్ ఓ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో గత 2019 గ్రామపంచాయతీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సెన్సిటివ్ మరియు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సంబంధిత మండల ఎమ్మార్వో , ఎంపీడీవో మరియు ఎస్ హెచ్ వో లు సమన్వయంతో గుర్తించాలని, అలాగే ఎన్ని పోలీస్ స్టేషన్లో వెబ్ కాస్టింగ్ అవసరము ఉందో, ఎంతమంది మైక్రో అబ్జర్వర్లు అవసరం ఉందో తెలపాలని సూచించారు

## బ్యాంకులు అందించే రుణాలతో వీధి వ్యాపారులు లబ్ధి పొందాలి

### -- మెప్మా పిడి స్వరూప రాణి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
పట్టణాల్లో, గ్రామాల్లో చిన్నచిన్న వ్యాపారం చేసుకునే వీధి వ్యాపారస్తులు బ్యాంకులు అందించే రుణాలతో లబ్ది పొందాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయ




సమావేశ మందిరంలో ఆర్పీలతో ప్రత్యేక సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మాలో ఉన్న ఆర్పీలు ప్రతి సంఘానికి రుణాలు ఇప్పించాలని, రుణాలు తీసుకున్న వీధి వ్యాపారస్తులు రుణాల వల్ల ప్రయోజనం పొందుతున్నారా పరిశీలించాలన్నారు. పాత సంఘాలతో పాటు కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని, వీధి విక్రయదారులకు పిఎమ్ఎస్వీఏ నిధి ద్వారా రుణాలు పెంచి వాటిని వారు ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. హుజూరాబాద్ ప్రాంతంలో ఎక్కువ మంది వీధి వ్యాపారస్తులు లబ్ది పొందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, డిఎంసి శ్రీవాణి, శ్రీనిధి మేనేజర్ అనిల్, టియంసి మల్లీశ్వరి, సిఎల్ఆర్పీ లు రమా దేవి, స్వరూప, టిఎల్ఎఫ్ ఆర్పీ అరుణ పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశయజ్యోతి పూలే

### -- వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
బడుగు, బలహీన వర్గాల ఆశయజ్యోతి మహాత్మ జ్యోతీరావు పూలే అని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పూలే 136వ వర్ధంతి వేడుకలు హుజూరాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రణవ్ తో పాటు పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అది అందరి హక్కు అని, అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని, ఆయన స్ఫూర్తితో హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటి అధ్యక్షులు ఇప్పలపెల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణ మూర్తి, గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, సందెల వెంకన్న, బుర్ర కుమార్, ఉపాధ్యక్షులు మార్త రవీందర్, వద్లూరి విజయ్ కుమార్, మధు, శ్రీనివాస్, సాగర్, కొలిపాక శంకర్, నరేష్, పూర్ణ చందర్, మేకల తిరుపతి, పుష్పలత, కొలిపాక శ్రీనివాస్, టి. శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, వేల్పుల రత్నం, రామ్ రాజేశ్వర్, శ్రీనివాస్, రాజ్ కుమార్, సొల్లు బాబు, ఎర్ర రవీందర్, బిఆర్ గౌడ్, కేఆర్ బిక్షపతి, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండల పరిధిలోని గూడూరు గ్రామం నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ఇంచార్జి



ప్రణవ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... గూడూరు గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సర్పంచ్ ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారు ప్రణవ్ నాయకత్వంలో పని చేస్తామని, గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాడే మోసిన ఎమ్మెల్యే పాడి

వీణవంక, ప్రభాత వార్త:
హైదరాబాద్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన యువకుడు యశ్వంత్ చికిత్స పొందుతూ గురువారం కన్నుమూశాడు. ఈ విషాద ఘటన గ్రామంలో తీవ్ర దుఃఖాన్ని నింపింది. వివరాల మేరకు... బి.టెక్ పూర్తి చేసి, వైజాగ్‌లో రెండేళ్లు ఉద్యోగం చేసిన యశ్వంత్, మూడు నెలల క్రితమే హైదరాబాద్‌లోని విప్రో సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. వారం రోజుల క్రితం అతను రాపిడో బైక్‌పై ఆఫీసుకు వెళ్తుండగా గచ్చిబౌలి ఫ్లై ఓవర్ పై అదుపు తప్పి కిందపడ్డాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన కారు యశ్వంత్ పై నుంచి వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పగా పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు. మృతుడు మంద రవీందర్ – సునీత దంపతుల కుమారుడు. శుక్రవారం గ్రామంలో యశ్వంత్ అంత్యక్రియలు జరుగుతున్న విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని, మృతుడికి ఘన నివాళులు అర్పించారు. అంతేకాక యశ్వంత్ పాడెను మోసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## కమలాపూర్ మండలంలో ఎన్నికల నామినేషన్ సెంటర్స్ పరిశీలన

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ సెంటర్స్ ని శుక్రవారం ఆర్డిఓ రమేష్, డిస్ట్రిక్ట్ ఎలక్షన్ కమిషనర్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ దేవేందర్, ఏసిపి ప్రశాంత్, ఎంపిడివో బాబు లు అంబాల, గూడూరు, కమలాపూర్ లలో పరిశీలించి నామినేషన్ పత్రాలను పరిశీలించారు. రిటర్నింగ్ ఆఫీసర్ లకు, సంబంధించిన అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆర్డిఓ రమేష్ సూచించారు. నామినేషన్ సెంటర్స్ వద్ద భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమ, నిబంధనలను అనుసరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆర్డిఓ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.



## గూడూరు లో బిఆర్ఎస్ పార్టీ తరపున బూడిద అర్చన, రానేష్ నామినేషన్

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండలం గూడూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్



అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున బూడిద అర్చన, రానేష్ నామినేషన్ పత్రాలను శుక్రవారం సమర్పించారు. ఈ సందర్భంగా బూడిద అర్చన మాట్లాడుతూ అవకాశం ఇస్తే గూడూరు గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తానని, తనను గెలిపిస్తే గూడూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బూడిద అర్చన తెలిపారు.

## మానకొండూర్ లో రోడ్డెక్కిన రైతులు..

**తరుగు పేరుతో రైతులను మోసం..**

**40 కిలోల బస్తాకు మూడు కిలోల అదనంగా తూకం..**

**ప్రధాన జాతీయ రహదారిపై రైతుల ధర్నా..**

మానకొండూర్ , ప్రభాతవార్త:
ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు, అధికారులు కుమ్మక్కై తరుగు పేరుతో 40 కిలోల బస్తాకు మూడు కిలోలు అదనంగా తూకం వేస్తూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని రైతులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ మానకొండూరు మండల కేంద్రంలో ని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై శుక్రవారం రైతులు రోడెక్కి ధర్నా చేపట్టారు. మానకొండూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోకి వరి ధాన్యం తీసుకువస్తే సెంటర్ నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, అధికారులందరూ కుమ్మక్కై 40 కిలోల బస్తాకు తరుగు పేరుతో మూడు కిలోలు అదనంగా తూకం వేస్తూ, ఒక క్వింటాల్ కు ఏడు కిలోలు అదనంగా దోపిడీకి గురి చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఆరోపించారు. మార్కెట్ యార్డులోనే మార్కెట్ చైర్మన్ కార్యాలయం ఉన్నప్పటికీ మార్కెట్ చైర్మన్, పాలకవర్గ



సభ్యులు ఏ ఒక్కరోజు రైతు సమస్యలను వారు అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవని రైతులు ఆరోపించారు. వరి ధాన్యం పంట కోత సమయంలో అకాల తుఫాను వర్షం పడటంతో రైతులు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పండించిన పంటను దళారులకు అమ్మితే గిట్టుబాట ధర రాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యాన్ని విక్రయించాలని రైతులు ధాన్యాన్ని తీసుకువస్తే తరుగు పేరుతో రైతులను అధిక దోపిడీ కి గురి చేస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న మానకొండూరు సిఐ సంజీవ్ ధర్నా వద్దకు చేరుకుని రైతుల సమస్య పరిష్కారం కోసం జిల్లా అధికారులతో మాట్లాడి పాత పద్ధతిలోనే తూకం వేసేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమింప చేశారు. దీంతో ప్రధాన రహదారిపై సుమారు అరగంట పాటు ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. వాహనా దారులు ఇబ్బందులు పడ్డారు. రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే నిరసనలు కొనసాగుతాయని రైతులు హెచ్చరించారు.

## యస్.జి.ఎఫ్ రగ్బీ పోటీలకు పారమిత విద్యార్థి

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:
నేటి నుండి తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా దోర్నకల్ లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్17 రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలకు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జనగామ నీరవ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రాష్ట్రస్థాయికి



ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.